PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — శుక్రవారం 5-8-83 సంపుటం 70 సంచిక: 124 — పుటలు: 8 — వెల: 50 పైసలు ★ HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా. రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80



సంపాదకీయం:

అభినందన

రాష్ట్రంలో గత 19 రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లు, ప్రభుత్వ కార్మికులు, ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చి ఆగస్టు 4వ తేదీ గురువారంనుంచి తిరిగి విధులకు హాజరుకావటం ముదావహం. పంతాకు పోయి మొండివైఖరిని అనుసరించకుండా ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో చర్చలు జరిపి ఒప్పందానికి వచ్చినందుకు ఇటు సిబ్బంది సంఘాల నాయకులు, అటు ప్రభుత్వ అధికారులు, నేతలుకూడా అభినందనీయులు. ప్రభుత్వోద్యోగులు సమ్మె జరపడం కొత్తఏమీ కాకపోయినా, ఈ మారు సమ్మె అదిలో కొంత సంచలనం సృష్టించిందనే చెప్పాలి. పెద్ద ఎత్తున అల్లర్లు చెలరేగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందేమోనని చాలామంది భయపడ్డారు. అయితే ఉద్యోగులు, అధికారపక్ష సభ్యులు, ప్రభుత్వం కూడా చాలా నిగ్రహంతో వ్యవహరించి అవాంఛనీయ సంఘటనలేవీ సంభవించకుండా చూడటం ప్రశంసనీయ మనక తప్పదు. ఈ సమ్మె ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులలో సమైక్య భావాన్ని పెంపొందింపచేయటం విశేషం. ఒప్పందానికి సంబంధించినంత వరకు ఉభయ పక్షాలవారు ఒకమెట్టు దిగివచ్చి రాజీ ధోరణిలో సర్వత్రా ఆమోదనీయమైన పరిష్కారానికి వచ్చారని భావించవచ్చు. సర్దుబాట్లు అంటూ లేకపోతే రాజీ యే సాధ్యంకాదు. అందుచేత ఒకరు మరొకరికి లొంగిపోయారన్న అపోహకు ఆస్కారంలేదు. అలా ఎవరుఅన్నా, అనుకున్నా అవివేకమనక తప్పదు. ఉద్యోగుల ప్రధానమైన కోరికలు దాదాపు అన్నిటినీ స్వల్పమైన మార్పులతో ప్రభుత్వం ఆమోదించింది. ఏతావాతా రిటైర్మెంట్ వయస్సు తగ్గింపు సమస్యే ఇంకా అపరిష్కృతంగా ఉన్నా, సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత దానికి కూడా సామరస్య పూర్వకమైన పరిష్కారం లభించ గలదని ఆశించవచ్చు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం కావాలి. నిరంకుశ ధోరణివల్ల సమస్యలు మరింత జటిలమై విపరీత పరిణామాలు సంభవిస్తాయి. సమ్మె కాలంలో ఉద్యోగుల నాయకులు ప్రభుత్వ నేతలు కూడా పరుషమైన పదజాలంతో పరస్పర నిందారోపణలు చేసుకున్నా, ఇకపై ఎలాంటి అనేకకారణాలకు తావు ఇవ్వకుండా అంతా కూర్చుంటు సభ్యులంతా వ్యవహరించి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలరని ఆశిద్దాం

శ్రీలంకలో అగ్రరాజ్యాల జోక్యం సహించరాదు: లోక్‌సభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

తన పరిస్థితిని అసరాగా తీసుకుని అగ్రరాజ్యం జోక్యాన్ని శ్రీలంక ప్రభుత్వం అనుమతిస్తే దానిని తీవ్రమైన విషయంగా తీసుకుంటామని భారత ప్రభుత్వం స్పష్టం చేయాలని గురువారం లోక్‌సభలో సభ్యులు కోరారు.

పలువురు సభ్యులు శ్రీలంక పరిస్థితిపై ప్రత్యేక చర్చ అనంపూర్వగా జరిగింది. రేపు కూడా కొనసాగుతుంది.

కేవలం శ్రీలంక పరిస్థితి కారణాలపై భారత్ శ్రీలంక విషయంలో జోక్యంచేసుకోవడాన్ని అంతర్జాతీయ వాయుక్రమం అనుమతించిందని బి. జె. పి. నాయకుడు శ్రీ జీవ్ మలాని హెచ్చరించారు. శ్రీలంకలో అగ్రరాజ్యం జోక్యమును గురించి శ్రీ ఇంద్రజిత్ గుప్త హెచ్చరించారు.

శ్రీలంకలో యిటీవల జాతుల వామపక్ష పార్టీలను నిషేధించింది. పేరాటకార్య కలాపాలకు బాధనీ. ప్రస్తుత పరిస్థితిని అసరాగా తీసుకుని యిప్పుడులు కట్టిస్తున్నాయని ప్రభుత్వం భావించడం వల్లనే అని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

తమిళులపై అత్యాచారాలు కొనసాగుతున్నందుకు ఎలుపురు సభ్యులు ఆందోళనను వెల్లడించారు. శ్రీలంకలో జాతి హత్యను ఖండిస్తూ సభ తీర్మానం చేయాలని కోరారు.

తమిళనాడులో రైళ్ళరద్దు

మద్రాస్, ఆగస్టు 4:

శ్రీలంక సమస్యపై తమిళనాడులో రైళ్ళ నిలుపుదల లంబోళనకు డి. ఎం. కె. యిచ్చిన పిలుపు దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారంనాడు రైళ్ళ రాకపోకలను నిలుపు చేయాలని ప్రధాని శ్రీమతి గాంధీ ఉత్తర్వు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ గురువారం మధ్యాహ్నం శ్రీమతి గాంధీకి టెలిఫోన్‌లో అభ్యర్థించిన మీదట ప్రధాని ఈ ఉత్తర్వు జారీ చేశారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. దొరైరాజలింగం వెల్లడించారు.

నివారు రైళ్ళతోసహా తమిళనాడులో శుక్రవారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు అన్ని రైళ్లు రద్దు చేయబడ్డాయి,

రైళ్ల నిలుపుచేయబడినందున ప్రయాణీకులకు యిబ్బంది లేకుండా రోడ్డు రవాణా సంస్థ అదనపు బస్సులు నడుపుతుంది.

ఉదయం 6 గం. లోగా మద్రాసు చేరుకోలేని రైళ్లను ముందు స్టేషన్లలోనే నిలుపుచేసి అక్కడి నుండి ప్రయాణీకులను బస్సులద్వారా మద్రాసుకు చేరుస్తారు.

అలాంటి ప్రయాణీకులకు ఆహారపొట్లాలు అందచేస్తారు. మద్రాసుకు మంచి నీటిని తెచ్చే ట్యాంకర్ రైళ్లు, గూడ్సు రైళ్లు కూడా శుక్రవారం నడుపుతారు

ఢిల్లీ వెళ్లే తమిళనాడు ఎక్స్‌ప్రెస్ 3 గం. ముందుగానే తెల్లవారుజామున 4 గం.కు బయలుదేరుతుంది

రాష్ట్రంలో రైలు సర్వీసులు రద్దు చేయబడడం ఈవారంలో ఇదిరెండవసారి

శ్రీలంక తమిళులపై దౌర్జన్యకాండ పట్ల తీవ్రమైన నిరసనకు రాష్ట్రంలో గురువారం డి. ఎం. కె. పార్టీవారు కేంద్రకార్యాలయం ముందు ప్రదర్శనం ప్రదర్శనలు జరిపారు.

రైళ్ల రద్దును ప్రకటించినందున శుక్రవారం తమపార్టీ "రైలురోకో" ఆందోళన జరుపవలసిన అవసరం కలిగిందని శ్రీ కరుణానిధి అన్నారు.

2500 మందికి పైగా తమపార్టీ కార్యకర్తలను ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారని ఆయన అన్నారు.



కలకల్లాడుతున్న కార్యాలయాలు; ఉద్యోగుల ఆనందోత్సాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 19 రోజుల సమ్మె తర్వాత గురువారం తిరిగి పనులకు హాజరయ్యారు. జూలై నెలకు వేతనాలు చెల్లించడానికి పెండనే ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం వైర్‌లెస్ ఆదేశాలు పంపింది.

గురువారం ఉదయం ఉద్యోగులు పనులకు హాజరు కావడానికి రాష్ట్ర సచివాలయం వద్దకు రాగానే ఆనంద ధ్యానాలు తనిపి బాయి, ఉద్యోగులు పరస్పరం అభినందనలు తెలుపుకొన్నారు. కొందరు సంతోషంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకొన్నారు. పలువురు ఉద్యోగులు ఆప్తులు తెరిచే వేళ కంటే చాలా ముందుగానే సచివాలయానికి చేరుకొన్నారు. సచివాలయం ఉద్యోగులకు చెందిన ఎనిమిది సంఘాల నాయకులు గేటువద్ద పిలవడి ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు సచివాలయంలో కి వెడుతుండగా ఉద్యోగులు "రామారావు జిందాబాద్" అని నినాదాలు చేశారు.

ముఖ్యమంత్రి మందహాసంతో వారి అభినందనలు స్వీకరించారు. తర్వాత ఈ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి చేంబర్‌కు వెళ్ళి ఒక్కొక్క సంఘం తరఫున విడిగా ముఖ్యమంత్రికి అభినందనలు అందజేశారు.

ఈ సంఘాల నాయకులు సచివాలయంలో వివిధ విభాగాలకు వెళ్ళి సమ్మెను విజయవంతం చేసినందుకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. సచివాలయం కారిడార్లను ఫ్లెక్సీలతో శుభ్రంచేసి అలంకరించారు.

సమ్మె శాంతియుతంగా జరిగినప్పటికీ, సమ్మెకాలంలో ప్రవర్తనా విధానమునకు ఉల్లంఘించిన ఆరోపణలపై ముగ్గురు గెజిటెడ్ అధికారులను సస్పెండ్ చేశారు.

వీరిలో ఒకరు అదిలాబాద్ జిల్లా ట్రెజరీ అధికారి, ఇద్దరు కృష్ణాజిల్లా తాసిల్దార్లు సమ్మె విరమించిన తర్వాత ఎప్పుడు సుహృద్భావ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని సస్పెండ్‌లో ఉన్న ఉద్యోగులను తిరిగి సర్వీలో చేర్చుకొంటారని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది,

ఉద్యోగుల కార్యాచరణసమితి నాయకులు త్రియుతులు పూర్ణచంద్రరావు, కాశీ విశ్వనాథం, స్వామినాథం ప్రభృతులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆర్థిక కార్యదర్శిని కలుసుకొని ఉద్యోగం వేతనాలు చెల్లించడానికి సత్వర ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు.

సర్వత్రా హర్షం

ఉద్యోగులు సమ్మె విరమించడం వల్ల పలు రాజకీయ పార్టీలు, కేంద్ర ట్రేడ్ యూనియన్లు, కార్మిక సంఘాలు, కొన్ని సభ్యులు హర్షం ప్రకటిస్తూ వ్యక్తిగత కార్యాలయాలకు సరాసరిగా ప్రకటనలు జారీ చేస్తున్నారు. సమ్మె కాలంలో ఎంతో నిగ్రహం ప్రదర్శించిన ప్రభుత్వ ఆస్తులు కాపాడిన ప్రజలకు, శాంతియుతంగా సమ్మెను పరిష్కరించిన ముఖ్యమంత్రికి శాసనసభలో చీఫ్ విప్ శ్రీ అరేటి కోటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమ కృషిలో ఉద్యోగులు, అనధికారులు విశేషంగా పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని, ఉద్యోగులు సమ్మె విరమించడం వల్ల భారతీయ జనతా శాసనసభా పక్ష నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు హర్షం ప్రకటించారు. స్నేహపూర్వకంగా సమ్మెను పరిష్కరించి ఉద్యోగులతో సౌహార్ద్ర సంబంధాలు నెలకొల్పుకోవలసిన అవసరాలను ప్రభుత్వం అర్థంచేసుకొన్నదనీ అయన అభినందించారు.

ఐక్యంగా శాంతియుతం సమ్మెను విజయవంతం చేసిన ఎన్. జి. వో. లను ఆయన అభినందించారు. ప్రభుత్వమూ, ఉద్యోగులూ గతాన్ని విస్మరించి ప్రజా సంక్షేమానికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెల్లకొర్రా ఉద్యోగులు సాగించిన, విజయం పొందిన ఉజ్వల పోరాటంగా చరిత్రలో ఈ సమ్మె నిల్చిపోగలదని శాసన మండలి (ఉపాధ్యాయ) సభ్యుడు శ్రీ ఎ. శ్యాంసుందర్-వు పేర్కొన్నారు. ఇక ముందు ఎన్.జి.వో.లు, టీచర్లు ఇతర ఉద్యోగుల సర్వీసు వివాదాల విషయంలో ప్రభుత్వం విధిగా సంప్రదించి తీరాలని ఈ సమ్మె ప్రభుత్వానికి నేర్పిందని అన్నారు. ఆర్డినెన్సు ప్రభుత్వం బానము తీసుకునేట్లు పోరాటం జరిపిన ఎన్ జి వో లను తెలంగాణా అఫిలియేటెడ్ కాలేజి టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జ్ఞానయ్య అభినందించారు.

ఇంటర్ బోర్డు సమ్మె

ఇదిలా వుండగా ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగులు మటుకు ఐదవరోజు నుంచి విరవధిక సమ్మె ప్రారంభించారు. విద్యాశాఖ కార్యదర్శితో జరిపిన చర్చలు విఫలమైనందువల్ల సమ్మె జరుపుతున్నారు. కళాశాలలు విద్యార్థుల సంఖ్య 1970 నుంచి వివరీతంగా పెరిగిన పరీక్షా బోర్డులో అదనపు సెక్షన్‌లు తెరవాలని, సంఘటిత వైద్యసౌకర్యాలు కల్పించాలని ప్రమోషన్లకు పదోన్నతులకు తగ్గించాలని ఇంటర్ బోర్డు ఉద్యోగులు కోరుతున్నారు. సమ్మె కొనసాగుతుందని బోర్డు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. వి. రామారావు చెప్పారు.

శ్రీలంక ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కుట్ర

కొలంబో ఆగస్టు 4:

శ్రీలంకలో 10 రోజులపాటు జరిగిన దౌర్జన్య కాండ ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవడానికి జాగ్రత్తగా రూపొందించబడిన కుట్రలో భాగమని అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే పార్లమెంటుకు తెలియజేశారు.

ఈ దౌర్జన్య కాండలో కనీసం 300 మంది మరణించారు. 75 వేల మంది నిరాశ్రయులైనారు.

వివిధ వర్గాలమధ్య వైమనస్యాలను ప్రోత్సహించేందుకు కుట్రదారులు 1500మందిని రిక్రూట్ చేసుకున్నారనీ వీరినందరినీ దేశంలోని మూడు రంగాలలోని వివిధ ప్రాంతాలకు పంపారని శ్రీ జయవర్ధనే వెల్లడించారు.

"కుట్రదారులచే రిక్రూట్ చేసుకోబడిన వారంతా గ్రూపు నాయకులని, ఈ గ్రూపు నాయకులు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళి అక్కడ స్థానికంగా పేరుమోసిన రౌడీని, అతనిద్వారా ఇతర రౌడీలను రిక్రూట్ చేసుకోవాలని నిర్ణయించబడింది. ఈ స్థానిక రౌడీలకు ఏ ఏ ప్రాంతాలపై దాడులు జరపాలన్న వివరాలను సంబంధించి విరివైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి"

"ఈ కుట్ర దాడులు, ఉత్తర ప్రాంతంలో గల వీధర్తకారులు ఒక ఒప్పందానికి వచ్చి, దేశంలోని వివిధ ప్రాంతాలలో ఒకేసారి దాడులు దౌర్జన్యాలు జరపాలని నిర్ణయించు కున్నారు.

ఈ పరిస్థితిలో జూలై 23వ తేదీన శ్రీవరదాలు 13 మంది సిపాయిలను హత్య చేయటంతో కుట్రదారులు అతకు ముందే ఆలోచించి పెట్టుకున్న విధానం ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాలలో హత్యాకాండ, గృహదహనాలు, దౌర్జన్య కాండ ఆరంభమైంది.

"దౌర్జన్యకాండకు సంబంధించి కుట్రదారులు ఒక ముప్పేట వ్యవహారాన్ని రూపొందించారు. ఈ విధంగా ప్రకారం తమిళులపై సింహళీయులను రెచ్చగొట్టాలి. అలాగే ముస్లింలపై కూడా సింహళీయులను రెచ్చగొట్టాలి. క్రైస్తవులపై బౌద్ధులను రెచ్చగొట్టాలి.

"ఈ ముప్పేట వ్యూహం ప్రకారం దౌర్జన్యకాండ చెలరేగగానే సైన్యంలో ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న కొన్ని వర్గాలు దేశంలో శాంతి భద్రతలను ప్రభుత్వమూ, పరిపాలనాయంత్రాంగమూ పరిరక్షించలేకపోయినందున తామే అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నట్లు ప్రకటించాలన్నది కుట్రదారుల పథకం. అని శ్రీ జయవర్ధనే వివరించారు.

త్రివిధ దళాలలోని ఏ వర్గాలు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ కుట్రలో పాల్గొన్నదీ శ్రీ జయవర్ధనే వివరించ లేదు.

శ్రీలంకలో గురువారంనాడు పరిస్థితి చాలావరకూ ప్రశాంతంగా వుంది.

అయితే ఉత్తరాది ప్రాంతాలలో మాత్రం రైళ్ళ రాకపోకలకు కొంత అంతరాయం కలిగింది.

రాజధానిలో కర్ఫ్యూ మరుటేళ సడలించబడింది. ఈ కాలంలో పౌరులు యథేచ్ఛగా రాకపోకలు సాగించారు. దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు తెరచివున్నాయి.

ముగిసిన బుధవారాలలో గృహదహనాలకు సంబంధించిన సంఘటనలు 15 తెలియవచ్చాయని, అయితే ప్రాణనష్టం ఏమీ జరుగలేదనీ అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు

ఎన్నిక సమయం నిర్ణయాధికారం ఎన్నికల కమిషన్‌కే వుండాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

లోక్‌సభకు గాని, అసెంబ్లీకి గాని ఎన్నిక ఎప్పుడు జరపాలనే విషయం నిర్ణయించడంలో ఎన్నికల కమిషన్‌కు సంపూర్ణ అధికారం వుండాలని ఎన్నికల కమిషన్ కార్యదర్శి శ్రీ కె. గణేశన్ సూచించారు.

రాజ్యాంగపరమైన కొన్ని మౌలిక అంశాలపై వివరణ కోరుతూ అటార్నీ జనరల్ ద్వారా న్యాయమంత్రిత్వ శాఖకు ఎన్నికల కమిషన్ లేఖ వ్రాసిందని ఇంకా సమాధానం అందలేదని ఆయన విలేకరులతో చెప్పారు.

రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన తొలగించి ఎన్నికలు జరపడానికి ఎన్నికల కమిషన్‌కు గడువు విధి చదవడానికి ప్రభుత్వానికి రాజ్యాంగ 356 అధికరణ క్రింద అధికారం వున్నదా అని కమిషన్ వివరణ కోరినట్లు శ్రీ గణేశన్ తెలిపారు

ఓటరు జాబితా సవరణ పూర్తి గాకపోవడం ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు రాజకీయపక్షాలకు తగిన వ్యవధి లేకపోవడం, తదితర ముఖ్యకారణాలపై ఎన్నికల కమిషన్ ప్రభుత్వం విధించిన గడువును పొడిగించవచ్చా అలాచేస్తే రాజ్యాంగపరంగా ఏర్పడే పరిణామాలేమిటి - అని కూడా ఎన్నికల కమిషన్ న్యాయమంత్రిత్వ శాఖను ప్రశ్నించినట్లు శ్రీ గణేశన్ చెప్పారు.

పార్టీవిరాయింపుల సమస్య పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

ఎన్నికల సంస్కరణలకు సంబంధించిన ఇతర సమస్యలతో పాటు రాజకీయ పార్టీ ఫిరాయింపుల సమస్యను కూడా ప్రభుత్వము పరిశీలిస్తోందని హోం వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ లక్ష్మీ రాజ్యసభలో చెప్పారు.

పార్టీ ఫిరాయింపుల సమస్య విస్తృతమైన ఎన్నికల సంస్కరణల సమస్యలో భాగమని, సమగ్ర దీనిని వేరుగా చూడటానికి వీలులేదని ఆయన డా॥ ఎం. ఎం. ఎస్. సిద్దు, శ్రీ సదాశివ బాగాయిత్కార్‌కు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

సమ్మె విరమణ: వివిధవర్గాల హర్షం

హైదరాబాదు ఆగస్టు 4:

రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ జి వో లకు మధ్య ఒప్పందం కుదిరి సమ్మె విరమించడం పట్ల ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకటనలో తెలిపాడు.

రాష్ట్రశాంతి హర్షం వెలిబుచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అలస్యంగానైనా చొరవ తీసుకుని ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషదాయకమని పార్టీ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రభుత్వానికి, ఎన్ జి, వో. లకు మధ్య కుదిరిన ఒప్పందం కార్యకర్తగానికి. ప్రజాస్వామ్యవాదులకు విజయం అని భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ పేర్కొన్న డి. రాష్ట్రాన్ని సమ్మెనుంచి పరిరక్షించి రక్షించడానికి అనువైన మార్గాన్ని ముఖ్యమంత్రి ఎంచుకోవడం హర్షణీయమని బి. జె. పి అభినందించింది.

యన్ జి. వో.ల సమ్మె విరమణ దృష్ట్యా ఆగస్టు 5-న తలపెట్టిన పాలు భూత సమ్మెను లెక్చరర్ల సంఘం విరమించుకొన్నది

సెంట్రల్ అసిస్టెంట్ సర్జన్‌ల సంఘం కూడా ప్రభుత్వానికి యన్ జి వో లకు మధ్య ఒప్పందం కుదిరినందుకు సంతోషం వెలిబుచ్చింది. యన్. జి వో.ల సమ్మె విరమణ దృష్ట్యా ఏడవతేదీన జరిగవలసిన ఈ సంఘం జనరల్ కౌన్సిల్ సమావేశం 21-వ తేదీకి వాయిదా వేసినట్టు ఒక ప్రకటనలో తెలిపాడు.

రెండు దోపిడీ ముఠాల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4:

విజయవాడలోని, వరంగల్ జిల్లా, నల్లగొండ జిల్లాలలోను దోపిడీలు జరిపిన రెండు వేర్వేరు ముఠాలను పోలీసులు పట్టుకున్నారు

విజయవాడ సిద్ధార్థ కళాశాల స్టాఫ్ క్వార్టర్స్‌పై గత మే 11 అర్ధరాత్రి దాటాక పిస్తోళ్లు బయను ధరించిన ఎడుగురు దొంగలు దాడిచేసి విన్నకోట సమీపంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు గదిలో బందించి రు. 34 వేల నామాను అపహరించి ఇంటిలోని దొంగిలించారు. వారే ఆ పక్కవారి నుంచి ఇంకా పై దాడిచేసి రు. 10 వేల విలువైన నామాను, నగలు దొంగిలించారు.

ఈ ముఠాకు చెందిన నలుగురిని పోలీసులు బుధవారం విజయవాడలో అరెస్టు చేశారు వారు ఆ రెండు ఇళ్ళలో దొంగిలించిన నగలన్నీ స్వాధీనం చేసుకున్నారు. సత్యం(25) బాబ్జీ(20). చంద్రు(22), కొన్నయ్య(20) అనే ఈ దొంగలు మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందినవారు. మిగతావారిని పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు

నల్లగొండజిల్లా ఆలేరువద్ద ఇళ్ళపై దాడిచేసి దొంగతనాలు చేసిన దొంగల ముఠా సభ్యుడొకని ఇటీవల కువైటులో అరెస్టుచేశారు. కలకొండ కుష్టయ్య(40) కలకొండ బంగయ్య(2)(పద్దూరి దొంగ వీరాడు), కోత కొండ బాలయ్య (కత్తి-దోపి) అనే ఈ ముగ్గురు వరంగల్ జిల్లా లేదా పక్కజిల్లాలకు చెందినవారు.

ఈ ముగ్గురు మరో కొందరితో కలిసి ఏప్రిల్ 9 రాత్రి రెండు ఇళ్ళనుంచి రు. 5800 విలువగల సామాను దోచుకున్నారు లిరిగి జూన్ 13 అర్ధరాత్రి ఆలేరు సమీపంలో పెద్దకందుకూరు గ్రామంలో నాలుగు ఇళ్ళపైకి, ఈముగ్గురు రు. 2 వేల విలువైన సామాను దోచుకున్నారు. కువనగిరి పోలీసులు ఈముగ్గురిని అరెస్టుచేసి ఈ రెండు గ్రామాల దొంగతనాలకు సంబంధించి రు. 16 వేల విలువైన సామానును వారినుంచి రాబట్టారు.

మరొకరైన మిగతావారినికూడా పట్టుకొని మిగతా సామాను రాబట్టడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కూడా తాము దొంగతనాలు చేసినట్లు ఈ దొంగలు అంగీకరించారు.

అణురియాక్టర నిర్మాణానికి రష్యా సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

దేశంలో రెండు అణురియాక్టర నిర్మాణానికి సహాయం చేస్తామని రష్యా తెలియజేసిందని ప్రధాని శ్రీమతి గాంధీ రాజ్యసభలో చెప్పారు.

రష్యా ప్రతిపాదనలోని సాంకేతిక అంశాలను మాత్రమే తెలుసుకుని మదింపు వేయడం జరిగిందని, వరతుల విషయం గురించి చర్చించలేదని అమె శ్రీ భద్రమహావీర్ కు వ్రాతపూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు. అణువిద్యుత్ కర్మాగారాల స్థాపనలో సహాయంకోసం ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో సంప్రతింపులు జరిపే ప్రతిపాదనేదీ పరిశీలనలో లేదన్నారు.

అణుశక్తి రెగ్యులేటరీ బోర్డు చేర్మన్ పదవికి తగిన వారి పేర్లు సిఫార్సు చేయడానికి అణుశక్తి సంఘం ఒక కమిటీని నియమించిందని అమె తెలియజేశారు

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ షల్జ్ యిటీవల భారత్‌కు వచ్చినప్పుడు భారత్ అమెరికా పైనిక సామగ్రి విక్రయం అదుపు సంబంధించిన షరతుల సమస్యను ప్రస్తావనకు తెచ్చారని లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ పి వి నరసింహారావు తెలిపారు

అమెరికానుంచి పాకిస్తాన్‌కు మరిన్ని అధునాతన ఆయుధాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

అధునాతనమైన "ఎల్కాన్" గగనతల నిరీక్షణ వ్యవస్థను అమెరికానుంచి కొనుగోలుచేయాలని పాకిస్తాన్ తలపెట్టింది. వాషింగ్టన్‌నుంచి వెలువడే "డిఫెన్స్ అండ్ ఫారిన్ ఎఫైర్స్" పత్రిక ఈ విషయం వెల్లడించింది.

పాకిస్తాన్ కొనుగోలుచేసే పథకరాలు ఖరీదు మూడుకోట్ల 80 లక్షల డాలర్లు వుంటుందని, అమెరికా పార్లమెంటు అమోదముదకోసం ఈ ఒప్పందం వేచి వున్నదని ఈ పత్రిక పేర్కొన్నది.

అంతర్జాతీయ సదస్సు ముగింపు

హైదరాబాద్, ఆగస్టు 4:

వర్షపాతం తక్కువగా వున్న పంటభూములలో నీటి పారుదల ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతాల్లో తాత్కాలికంగా నీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటు గురించి జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సు గురువారం ఇక్కడ ముగిసింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 70 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

అణువిద్యుత్ కర్మాగారాల స్థాపనకు ఆయుధాయి

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

అధునాతనమైన "ఎల్కాన్" గగనతల నిరీక్షణ వ్యవస్థను అమెరికానుంచి కొనుగోలుచేయాలని పాకిస్తాన్ తలపెట్టింది. వాషింగ్టన్‌నుంచి వెలువడే "డిఫెన్స్ అండ్ ఫారిన్ ఎఫైర్స్" పత్రిక ఈ విషయం వెల్లడించింది.

పాకిస్తాన్ కొనుగోలుచేసే పథకరాలు ఖరీదు మూడుకోట్ల 80 లక్షల డాలర్లు వుంటుందని, అమెరికా పార్లమెంటు అమోదముదకోసం ఈ ఒప్పందం వేచి వున్నదని ఈ పత్రిక పేర్కొన్నది.

చెన్నారెడ్డి విందు

హైదరాబాద్, ఆగస్టు 4:

గవర్నరు శ్రీ అబ్రహాంతో మాదీ గవర్నరు డా॥ ఎం. చెన్నారెడ్డి గురువారం విందు ఏర్పాటు చేశారు ఈ విందుకు గవర్నరు కుటుంబ సభ్యులు, ముఖ్యమంత్రి శ్రీ రామారావు, ఆయన భార్య వచ్చారు.

బీహారు ముఖ్యమంత్రి రాజీనామా?

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

బీహార్ ముఖ్యమంత్రి డా॥ జగన్నాథ్ మిశ్రా శుక్రవారం ఇక్కడికి రాగానే ఢిల్లీ శ్రీమతి ఇందిరా గాంధీకి తమ రాజీనామాను సమర్పించవచ్చని తెలిసింది

అయన్ను ఢిల్లీ రావలసిందిగా కేంద్ర నాయకులు కోరారు.

శ్రీమతి గాంధీ నాయకత్వంపట్ల పూర్తి విధేయతను బీహార్ ముఖ్యమంత్రి నిల్పుకుంటానని తెలిసింది తమ భవిష్యత్తును గురించి అపే తీసుకునే నిర్ణయాలకైనా కట్టుబడివుంటానని అయన తెలియజేశారు.

మక్కల్ కురల్ సంపాదకునికి శిక్ష

మద్రాసు, ఆగస్టు 4:

తమిళ వార్తాపత్రిక "మక్కల్ కురల్" సంపాదకుడు శ్రీ ఎం ఎస్ జగన్నాథ్ కు సిటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఒక సంవత్సరం శిక్ష, రు. 1000 జరిమానా విధించారు.

జస్టిస్ పక్షం ప్రధాన కార్యదర్శి శ్రీ వీరమణి వేసిన పరువునష్టం దావాలో అయనకు శిక్ష పడింది.

ఇద్దరి మృతి

బాపట్లమాన ఆగస్టు 4:

ఒక ప్రయివేట్ విమానం వాల్ విమానాశ్రయం దగ్గర కూలి ఇద్దరు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

కన్నపు దొంగ అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 4:

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు [illegible] అయిన [illegible] ఇ. 1 [illegible] అరెస్టు చేశారు.

[illegible] విశే [illegible] ఆగస్టు 31న [illegible] కొట్టి [illegible] అమ్మడానికి [illegible] ప్రయత్నిస్తుండగా అయన్ను అరెస్టు చేశామని పోలీసులు చెప్పారు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ బ. ఏకాదశి శుక్రవారం

1983 వ సం. ఆగస్టు 5 శుక్రవారం. ఏకాదశి వ. 2.16, వృగ : రా. 12.07, వర్జ్యం: ఉ. 6.57 ల. 8.27 వరకు.

1983వ సం. ఆగస్టు 6 శనివారం. ద్వాదశి వ. 11.32, ఆర్ద్రా : రా. 9.56, వర్జ్యం: ఉ 7.45 ల 9.12 వరకు.

ఒడలేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొడులకు నవి పేయకునికి వరాయణము పరమ ధర్మవథములెల్లన్,
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ బ. ఏకాదశి శుక్రవారం

సహజీవనం తప్పదు

శ్రీలంక ప్రభుత్వంవారు తమ దేశంలో చెలరేగిన అలజడిని ఎదుర్కొనేందుకు అమెరికా, బ్రిటన్, బంగ్లాదేష్, పాకిస్తాన్‌ల సహాయం కోరినట్లు ప్రముఖంగా ఒక వార్త వెలువడింది. దీనిని న్యూఢిల్లీలో ఉండే ఒక అమెరికా వార్తాసంస్థ విలేఖరి వెలువరించారు. ఈ వార్తలో నిజంలేదని భారతదేశంలోని శ్రీలంక రాయబార కార్యాలయంవారు ప్రకటించారు. కాని, అందులో కొంత యదార్థం ఉందనే భారతదేశపు విదేశాంగ శాఖమంత్రి శ్రీ నరసింహారావు అనుకుంటున్నారు. భారతదేశం అమెరికా, బ్రిటన్, బంగ్లాదేష్, పాకిస్తాన్‌ల ప్రభుత్వాలని ఈ విషయమయి వివరణకోసం అడిగింది. ఇప్పటికి ఒక దశాబ్దానికి పయిగా శ్రీలంకలో కొందరు ప్రభుత్వానికి ఎదురు తిరిగారు. అప్పుడు భారత ప్రభుత్వం అప్పటి శ్రీలంక సర్కారుకి హెలికాప్టరులు పగయిరా పంపి తోడ్పడింది. ఈ చర్య భారతదేశంలో వామపక్షాలుగా పరిగణింపబడేవాటికి చెందినవారికి కొందరికి కోపం తెప్పించింది. ఆ సందర్భంలో వెలువడిన కొన్ని వార్తల ప్రకారం శ్రీలంకలో ఎదురు తిరిగినవారు ఉత్తర కొరియాలో కొందరి మద్దతు ఉన్నవారు; అనాదిగా కొరియా వారికి చీనా వారికీపడదు కనుక ఉత్తర కొరియా హస్తం వెనుక రష్యాహస్తం ఉండవచ్చునని కూడా కొందరు అన్నారు. ఈ ఆరోపణ అంతగా ప్రచారంలోకి రాలేదు. ఇప్పుడు శ్రీలంకలో మళ్లీ రష్యామీదనే అనుమానం కలుగుతున్నట్లు భావించాలి. అందుచేతనే ఆ దేశంవారు అమెరికా, బ్రిటన్, పాకిస్తాన్, బంగ్లాదేష్‌ల సహాయాన్ని కోరుతున్నారనుకోవచ్చు. 1962లో భారతదేశంతో చీనా యుద్ధంచేసినప్పుడు పండిత నెహ్రూ అమెరికా సంయుక్త రాష్ట్రాలవద్ద ఆయుధ సహాయం కోరారు కాని సోవియట్ యూనియన్‌వద్ద కోరలేదు. 1971లో బంగ్లాదేష్ యుద్ధం వచ్చినప్పుడుమాత్రం అమెరికావారు భారతదేశానికి వ్యతిరేకంగానే ఉన్నారు. నేటి ఆగ్నేయ ఆసియాలోని రాజకీయ పరిస్థితులు అయోమయంగా ఉన్నాయి. ఎంత అయోమయంగా ఉన్నప్పటికి శ్రీలంక ప్రభుత్వంవారు క్రమంగా తమ దేశం అనుసరిస్తూ వచ్చిన విధానాలని మారుస్తున్నారని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఇంకొక విధంగా భారతదేశంకూడ కాలానుగుణంగా తన విధానాలని మార్చుకుంటోంది. కాని మార్పు ఫలితంగా పెద్ద సంచలనాలు ఏమీ రావటంలేదు. శ్రీలంకలో వచ్చిన కల్లోలం అధికంగా భాషకి సంబంధించినది. భారతదేశంలోనూ వేరు వేరు భాషలు మాటలాడేవారిమధ్య ఘర్షణలు లేవనటానికి వీలులేదు. శ్రీలంకలో సింహళభాష మాటలాడేవారు అధికంగా బౌద్ధులు, తమిళం మాటలాడేవారు అధికంగా హిందువులు. కాని, ఇక్కడ మతకలహం మొదలయినదని ఎవరూ అనలేదు. కనీసం రెండువేల సంవత్సరాలుగా సింహళద్వీపంలో ఉంటున్న తమిళుల సమస్యని శ్రీ జయవర్ధనే వంటి వారు దమననీతితో సాధించలేరు ఉత్తర ఐర్‌లాండ్‌లో బ్రిటన్ దమన నీతినే అనుసరిస్తోందనే వారూ ఉన్నారు. అక్కడ జరిగే దౌర్జన్యాలకి అంతులేదు. కాని, ఎప్పుడో ఒకప్పుడు ఉత్తర ఐర్‌లాండ్‌తో బ్రిటన్ సంధిగా కుదుర్చుకోక తప్పదు. అదేవిధంగా శ్రీలంకవారు కూడా యదార్థాలని గురించి తమిళులతో సహజీవనం చెయ్యక తప్పదు. భారతదేశం నేటి అలజడి విషయమయి అనుసరించవలిసిన విధానం ఏమిటో ఇప్పుడు స్పష్టంగా చెప్పటం కష్టం. అవసరంవస్తే శ్రీ జయవర్ధనే ప్రభుత్వమే భారతదేశంయొక్క సహాయాన్ని అర్థించవచ్చు. సైన్యం ప్రభుత్వం మాట వినకపోతే చాలా ప్రమాదకరం. శ్రీలంకలో నివసించే తమిళులు కూడా దౌర్జన్యవాదుల దర్యలచేత ఆకర్షింపబడరని ఆశించాలి.

థియేటర్ యజమానులకర్తవ్యం

రాజమండ్రి, ఆగస్టు 3: ప్రేక్షకులకు వినోదాలు సమకూరించబడుతూనే గత వారంలో జాగ్రత్తగా ఆలోచించే సామర్థ్యం, బాధ్యత సినీమా థియేటర్ల యజమానులలో ఉండాలని పట్టణ సినీ ఎగ్జిబిటరులు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. నిమ్మగడ్డ అన్నారు.

శ్రీ బాలుక్కు (ఎ.సి.) థియేటర్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆదివారం జరిగిన సభలో సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా పిల్లలూటా సినిమాలు చేడ, నిత్య జీవితంలో ఆందుబాటులోని ప్రధాన వినోదమని చెబుతూ ప్రేక్షకులు కూడా క్రమశిక్షణతో మెలగి థియేటర్ల పరిరక్షణకు సహకరించి పరిపాలించాలని విజ్ఞప్తి చేశారు.

రిజిస్ట్రార్ ఆదాయపు పన్ను అధికారి శ్రీ పాలగిరి శ్రీరామమూర్తి సభా వేదికపై అధ్యక్షత వహిస్తూ, థియేటర్ల నిర్వహణలో యాజమాన్యాలు ధర్మ విరుద్ధమైన కార్యాలకు పాల్పడ కూడదని హితవు చెప్పారు.

థియేటర్ అధినేత శ్రీ నిజమూర్తి వెంకట తిమ్మరాయుడుమూర్తి స్వాగతం పలికారు.

శ్రీ నిజమూర్తి మారతి థియేటర్ నిర్మాణానికి తోడ్పడినవారికి కృతజ్ఞతా పూర్వక సుమనా గులాబి పుష్పాలను బహూకరించారు.

తొలుత శ్రీ బండ్లమూడి పెదయ్య శాస్త్రి ప్రార్థన చేశారు. (వి)

రాను రాను ఆయుర్వేదం అంతరించిపోతోందా?

వేల సంవత్సరాల పూర్వం నుంచి మనదేశంలో ప్రచారంలో ఉన్న దేశీయమయిన వైద్యం ఆయుర్వేదం, ఈనాటి పాశ్చాత్య వైద్య పరిశోధనలలో కనుగొనబడుతున్న క్రొత్త విషయాలని చెప్పబడుతున్నవెన్నో మన ఆయుర్వేద గ్రంథాలలో చెప్పడం జరిగింది. పాశ్చాత్యులు 17వ శతాబ్దిలో కనుగొన్న రక్తప్రసరణ గురించి, క్రీ.పూ.1500 సం.లకు ముందే చరకుడనే మహర్షి తన ఆయుర్వేద గ్రంథంలో వ్రాసినట్లు చరక సంహిత ద్వారా మనకు తెలుస్తోంది. పిండోత్పత్తి, గర్భకోశ వ్యాధులు మొదలగు వాటి గురించి ధన్వంతరి, సుశ్రుతుల వంటి మన ప్రాచీన ఆయుర్వేద శాస్త్రజ్ఞులు విపులముగా, శాస్త్రీయంగా చెప్పి ఉండిరి. చరక, సుశ్రుత సంహితలలో తెలియజేయబడిన ఔషధ, శస్త్ర, వైద్య పద్ధతులు ఆధునిక పద్ధతులు శేమీ తీసిపోవని రోగులు నివసించు ప్రదేశాలలోనూ క్షుద్రమృగమిహార ద్రవ్యాలు వాడటం, శస్త్ర చికిత్సకు ముందు వాత్సుడీయడం వంటి ఆధునిక వైద్య విధానాలెన్నో మనదేశంలోకి ప్రచీనకాలంనుంచి ఆయుర్వేద పద్ధతులలో ఉన్నవనీ, రెండు రకాలవైద్యాలనూ తులనాత్మకంగా పరిశీలించినవారు అభిప్రాయపడుతున్నారు.

ఇటువంటి ఆయుర్వేదం ఈనాడు ప్రజలచే ఎందుకు నిరాదరించబడుతోంది? ఆయుర్వేద విజ్ఞానం ఎందుకు కనుమరుగవుతోంది? అనే ప్రశ్నలకు జవాబు ఆలోచిస్తే, అన్నిటికీ ఒకటే జవాబు. మనది అనేది ఎంత మంచిదైనా దానిపై చిన్న చూపు. పొరగుది అంటే వివరితాభిమానం.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి దశాబ్దాన్ని పరిశీలిస్తే ఆయుర్వేదాన్ని పునరుద్ధరించాలనే ప్రయత్నాలు కొన్ని జరిగాయి. అప్పటి ప్రధాని పండిట్ నెహ్రూకుకూడాఆయుర్వేదమంటేఎక్కువ అభిమానం ఉండేది. కాని, రాను రాను ప్రభుత్వంలోను, ఆయుర్వేద అభివృద్ధి కారకులలోనుకూడా ఏర్పడిన నిర్లక్ష్యమే ఆయుర్వేదానికి నేటి దుస్థితికలిగించింది.

పాశ్చాత్య వైద్య ప్రభావం ఎక్కువ కారణంగాను, ఆ వైద్యులు అనుసరించే ఆకర్షణ పద్ధతులు ఆయుర్వేద వైద్యులు అనుసరించకపోవటం చేతను, అతేగాక, ఆయుర్వేద గ్రంథాలలోవిజ్ఞానం ప్రజలకు తెలిసేలా ప్రచారం జరగకపోవడం చేతను, మహమ్మదీయుల కాలంనుంచి సోగొట్టుకున్న ప్రాచుర్యాన్ని, స్వరాజ్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా, ఆయుర్వేదం తిరిగి పొందలేకపోయింది.

ఆయుర్వేద విజ్ఞానం నిండిన గ్రంథాలు క్రమంగాకనుమరుగులవుతున్నాయి. క్రీ.శ. 16వ శతాబ్దం వరకు చరక, సుశ్రుతసంహితలు, వాగ్భటరసు, రసరత్నాకరం, రసేంద్ర చింతామణి ధన్వంతరి అశ్వినీతంత్రము భోజతంత్రము కృష్ణాత్రేయ తంత్రము వంటి వందలాది ఆయుర్వేద గ్రంథాలు ప్రచారంలో ఉండేవి కాయచికిత్స, కౌమారభృత్యము, భూత విద్య, పూర్వాంగ చికిత్స, శస్త్ర చికిత్స, విష చికిత్స, రసాయన చికిత్స, వాజీకరణచికిత్స మొదలగు అష్టవిధ పద్ధతులతో ఆయుర్వేద వైద్యం చేయబడేది. పై గ్రంథాలలో కొన్ని ప్రస్తుతం నామమాత్రంగానే మిగిలాయి. చరక సుశ్రుతాలలో కొన్ని భాగాలు మాధవ నిదానం, బనవరజీయం, యోగరత్నాకరం, వంటి ఆయుర్వేద గ్రంథాలు కొన్ని మాత్రమే నేడు లభిస్తున్నాయి. ఇకూడాపుస్తకాలుతరుగుతున్నాయి.

ఆయుర్వేద గ్రంథాలన్ని సంస్కృతంలో ఉండడం చేత, లభిస్తున్న కొన్నిటికి కూడా సరయిన అనువాదాలు లేకుండా ఆయుర్వేద విజ్ఞానం ప్రజలకందడంలేదు ఈ గ్రంథాలలోని విజ్ఞానమంతా ఎక్కువ భాగం సంకేత పదాలతోను, కొంత తాత్విక భావాలతోనుండి ఉండటం చేత కూడా ఈ గ్రంథాలకు పూర్వ ప్రాచుర్యం లభించడం లేదు. ఆయుర్వేద విజ్ఞానం ప్రజలలో బాగా విస్తరించాలంటే, లభ్యమవుతున్న ఆయుర్వేద గ్రంథాలకై, వివరణలతో కూడిన సరళాను వాదాలు, సామాన్య ప్రజలకు కూడా తెలిసే విధంగా వ్రాయబడాలి. ఆయుర్వేది వైద్యులు నిష్ణాతులు కావాలి. అప్పుడు వర్తమాన పద్ధతులలో ఆయుర్వేదాన్ని ప్రచారంచేయాలి. ఉత్త ప్రచారం వల్ల లాభంలేదు.

పాశ్చాత్య వైద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని కోట్లరూపాయలు వెచ్చిస్తోందనీ, దాలో నాలుగోవంతు ఆయుర్వేదం కోసం వెచ్చించినా మన దేశీయ వైద్యం ఈ పరిస్థితులలో ఉండేదికాదనీ, ఎందరో ఆయుర్వేద అభిమానులు తమ ఆవేదన ప్రకటిస్తూనే ఉన్నారు. ఆయుర్వేదం పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమతో వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు.

—అ శ్వి వి.

కొత్త విత్తనాలు అన్ని వేళలా మంచివికావా?

హరిత విప్లవానికి పునాదులైన పొట్టి వరి వంగడాల శక్తి సామర్థ్యాల మీద పరిపూర్ణ విశ్వాసంతో వున్న ఈ నాటి రైతాంగం ప్రతి పంట కాలంలోనూ ఇంకా ఇంకా అధిక దిగుబడులు సాధించాలన్న దృష్టితో కొంగ్రొత్త వరి విత్తనాలు గురించి నిత్యం ఆసక్తి చూపిస్తోంది.

అధికోత్పత్తి నిమిత్తం వ్యవసాయ పరిశోధన స్థానాలు అనుక్షణం కొత్త వంగడాల్ని రూపొందించి విడుదల చేస్తూనే వున్నాయి. వాటినివ్యవసాయ శాఖ రైతుల కందించి పూడ్చించి సకాలంలో సరైన సాంకేతిక సలహాలిస్తూ రైతాంగానికి సహకరిస్తూనే వుంది. ఆయినా నేటి రైతుకి తృప్తి తీరడం లేదనిపిస్తోంది (క్షమించాలి) ఇంకా-ఇంకా....అన్న తపనతో కొత్త విత్తనం మీది వ్యామోహాన్ని విపరీతంగా పెంచుకుంటున్నారు. దీన్ని కొంతమంది తెలివిగా తమ కనువుగా మల్చుకుని లాభంపొందుతున్నారు.

ఏ విధంగానంటే ఫలానా పూర్లో-ఫలానా వారు పూడ్చిన కొత్త విత్తనం ....అన్ని బస్తాలు రాలిందట. అదాయన ఎక్కడ్నుండో తెప్పించాడట" ఇలాంటి వింత వింత వార్తలు అంచెలంచెలుగా గ్రామాల్ని, రైతుల్ని చేరడం-వెంటనే వచ్చిన వారికి ఆ అసామి హెచ్చుధరకి ఆ విత్తనాల్ని అమ్మడం-లబ్ధిపొందడం అనేదీనాడు ఒక వ్యాపారంగా చెలామణిలో వుంది. దానివల్ల రాబోయే కష్ట నష్టాల్ని ఏ మాత్రంఆలోచించకుండా పూడ్చేసిచివరలో చాలా మంది బాధ పడుతున్నారు.

ప్రాంతాన్ని బట్టి-అక్కడి వాతావరణ పరిస్థితుల్ని అనుసరించి వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన కొత్త రకాలుకి నిర్దిష్టమైన లక్షణాలు — ప్రమాణాలుంటాయి గనుక అవి మంచి పంట నిస్తాయి. దోకా వుండదు.

కాని తలతోకలేని రకాల్ని వ్యాపార దృష్టిలో అమ్మిన విత్తనాల్ని పూడ్చితే శ్రమకి తగ్గ ఫలితం వుండదు సరికదా కొన్ని పరిస్థితుల్లో తీరని నష్టానికి గురికాక తప్పదు. దానికార్కారణం : ఆ పూడ్చిన వరికి ఏ మోతాదులో ఎరువులు ఎంతెంత వాడాలో తెలీదు. ఎక్కువ తక్కువలు వేసినా ఉపయోగం వుండదు. ఏ రకం చీడ పీడల్ని కిది తట్టుకుంటుందో-లేక లొంగిపోతుందో తెలీదు. అసలది ఎన్ని రోజులకొస్తుందో తెలీదు. ఈ అయోమయ పరిస్థితుల్లో విపరీతమైన సస్య రక్షణ ఖర్చులు యితర వ్యవసాయ ఖర్చులు ఇబ్బడిముబ్బడై వచ్చిన ఆదాయాన్ని మింగుతున్నాయి. కానిది ఒక విధంగా గుడ్డిలో మెల్ల. కొన్ని ఆ బాపతు సస్యాలు ఈనేది ఈస్తువుంటే అయిపోయిన గింజలు రాలిపోతుంటాయి. ఒక్కసారి ఈనదు, దానివల్ల చివరికి చేతికొచ్చేది బహు స్వల్పం తిరవి నష్టం సంభవించి వ్యవసాయకునిలో నిరాశా నిస్పృహలు ఆవరించి బాధిస్తాయి.

అందుకే పరిశోధనా కేంద్రాల్లో సంవత్సరాల తరబడి పరిశీలించాక విడుదల చేసిన కొంగ్రొత్త వంగడాల్ని నైనా సరే ప్రారంభంలో వ్యవసాయ శాఖ "మినికిట్లు"గా రైతుల పొలాల్లో పదేసి సెంట్ల విస్తీర్ణాల్లో పూడ్చించి వాటి రాకపోకలు వగైరాల్ని నిశితంగా అంచనా కటిగాని హెచ్చు విస్తీర్ణంలో సాగుచెయ్యడానికి సిఫార్సు చెయ్యదు. కొన్ని అనుకూలవాతావరణ పరిస్థితుల వల్ల ఆ పది సెంట్ల సస్యం లాభంకకపోయినా అంతగా ఎవరినీ బాధించదు. కాని అదే పెద్ద విస్తీర్ణంలో సంభవిస్తే చెప్పనలవి కాని బాధ భయమూ ఏర్పడతాయి.

వాళ్ళు వీళ్ళు చెప్పింది పట్టుకుని ఆసక్తితో ఆరాటపడకుండా ఒకటి రెండు సీజన్ల ప్రతీ కొత్త వరికాన్ని పరిశీలించడం మంచిది. లేకపోతే స్వల్ప విస్తీర్ణంలో సాగుచేసి గమనించడం ఉభయతారకం. దిగుబడి బాగుంటే దాన్నే అభివృద్ధి చేసుకుని పూడ్చుకోవచ్చు. దానివల్ల హెచ్చు ఖరీదుకి విత్తనం కొనుగోలు వ్యయం తప్పుతుంది. అదీకాక కేళీలేని స్వచ్ఛమైనది ఒనగూడినట్లవుతుంది.

వ్య. శాఖ విత్తన గిడ్డంగి సరఫరా విత్తనాల్ని కాని ఆ శాఖ పర్యవేక్షణలో సాగయ్యే రైతుల మరియు తదితర విత్తనాలి సంస్థల విత్తనాల్ని పూడ్చడం శ్రేయస్కరం.

—మాధవరపు కృష్ణ.

పర్తిపనీ అడిగేచేస్తున్నారా?

ఆర్యా, గత నెల 16 వ తేదీన ప్రారంభమైన ఎన్. జి. ఓ ల సమ్మె విషయంలో ఇంత వరకు ఏదీ తేలలేదు. ముఖ్య మంత్రి ప్రవేశ పెట్టిన అర్థినెన్సును తొలగించమని కోరిన ఎన్. జి. ఓ ల కోర్కె సమంజసమే. ఉద్యోగుల హక్కులను హరించే హక్కు ఈ స్వతంత్రభారత దేశంలో ఎవరికీ లేదు. ముఖ్యమంత్రి గారు ప్రజల నుద్దేశించి చేసిన రేడియో ప్రసంగం పత్రికలకు విడుదల చేసిన రెండవ ఉపన్యాసములో ఎన్. జి. వో లు అడగని కోర్కెలను ప్రస్తావిస్తూ ప్రజలనే తీర్పు ఇమ్మన్నారు. ఈయన చేసిన ప్రతిపనీ ప్రజలనడిగే చేస్తున్నారా? ప్రజల నడిగే ఎన్ జీ. ఓ. లకు జీతాలిస్తున్నారా? వారిని పనులలో నియమిస్తున్నారా? అమాయకులైన ప్రజలను తన మాయమాటలతో మాయ చేస్తూ విడదీస్తున్నారు తెలుగు దేశం తరపున ఎన్. జి వో. లకు వ్యతిరేకంగా తయారు చేసిన కేసెట్లు కార్యకర్తల ఖర్చులు ఇవన్నీ ప్రజలనడిగే చేశారా? అరు కోట్ల ప్రజల్లో ప్రతి ఎన్. జీ వో. ల కుటుంబాలతో సహా లెక్క వేస్తే సగం మంది ఎన్. జి. వో లే ఉన్నారు. ఈనాడు మన ముఖ్యమంత్రి గారు ఈ స్థానంలో ఉన్నారంటే కారణం ఎన్. జి. ఓ. లే గాని అల్ప సంఖ్యాకులు-బడుగు వర్గాల వారూ కాదు. ఎలక్షన్లకు ముందు ఎన్. జి ఓ. ల కోర్కెల తీర్చలేని ప్రభుత్వమూ ఓ ప్రభుత్వమేనా? అని విరిసించినవ్యక్తి ఈనాడు అదే ఎన్. జి ఓ ల కాళ్ళ కిందికి నీళ్ళు తెస్తున్నారు ఎన్. జి ఓ ల పనులన్నీ ప్రజలు చేస్తారా? అసలు ప్రజలు అంటే ఎవరు? అందరం ప్రజలమే. ప్రభుత్వానికి పునాది ఎన్. జి. వో లే. ఆ పునాదిని పదగొట్టాలనుకుంటే దానిపై గట్టిన భవనమే నేల మట్టమౌతుంది.

మేరిసువర్ణ. ఇంటినం. -1-8.4 బి ఆజాద్ పేట, హిందూపురం-515201.

లేఖలు

ముఖ్యమంత్రి పర్యటనం

ఆర్యా, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ ల సమ్మెపై ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీఎన్. టి. రామారావు ప్రసంగాన్ని జూలై 18వ తేదీ (సోమవారం) రాత్రి హైదరాబాదు 'ఆకాశవాణి కేంద్రం' నుంచి ప్రసారం చేయడానికి ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ నిరాకరించినట్లు పత్రికలోని వార్తలను చదివి దిగ్భ్రాంతి చెందాను.

గంటా తవిటిరెడ్డి, సుబేదారుపేట, బరంపురం, ఒరిస్సా.

సమ్మె

ఆర్యా తెలుగుప్రజలకు అయ్యే ఖర్చు 665 కోట్లు. ఎన్. జి. ఓ లకు అయ్యేఖర్చు 615కోట్లు అని అన్నారు.

కానీ ఎన్ జి. ఓ. లకు ఇంత ఖర్చు చేస్తేనే గాని తెలుగు ప్రజలకు 665 కోట్లు సద్వినియోగం ప్రభుత్వం ద్వారా జరగటలేదు.

ఇంత లెక్కకట్టిన అన్నగారు మంత్రుల జీతాలు ఒక్కసారిగా 10 000రూ చొప్పున పెంచడానికి గల కారణాలు ఏమిటి?

ఉద్యోగవిరమణ వయస్సు 55 ఏళ్ళకు తగ్గించి మూకుమ్మడిగా వేల సంఖ్యలో ఉద్యోగులను పదవీచ్యుతులను చేసారు. ఇది ఎంతవరకు న్యాయం.

మూలిగే నక్కమీద తాటి పండు పడ్డట్లు రేపో మాపో పోయేఉద్యోగుల మీద నీ అధికార ప్రయోగం. ఇదిగో ఈ సంవత్సరం నుంచి జేరిన ఉద్యోగులకు ఈ పదవీ విరమణ వయస్సు వర్తిస్తుంది అని అంటే ఎంత సమంజసంగా ఉండేది. అసలు ప్రభుత్వానికి ఎన్. జి. ఓలకు ఈగొడవలు వచ్చేవా?

ఇది ప్రజల సమస్య కాదు. ప్రభుత్వోద్యోగుల సమస్య.

ఇది ఒక పెద్ద సమస్యగా సృష్టించి పేదవారిలోనే పోట్లాట్లు సృష్టించవద్దు అని ముఖ్యమంత్రి గారికి మనవి చేసుకొనుచున్నాను.

వి. గంగాధర్, సల్లగేటు, శంకర మఠం దగ్గర కృష్ణలంక, విజయవాడ.

అభినందనలు

ఆర్యా రేడియోలో ప్రసారం చేస్తున్న ప్రతి కార్యక్రమము ఎంతో ఉపయోగాన్నిచేకూర్చుతుంది. ముఖ్యంగా నాటికలు నాటకాలు, కవితలు, ప్రసంగాలు, చర్చలు పరిచయాలతో కూర్చిన కార్యక్రమాలు, రైతులకు సంబంధించిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో విజ్ఞానాన్ని, వినోదాన్ని, ఆనందాన్ని, ఆసక్తిని సత్ఫలితాలు చేకూర్చుతున్నవి ఉన్నత పాఠశాలల విద్యార్థుల కార్యక్రమము. ధర్మ సందేహాలకు ఉషశ్రీ సమాధానాలు ఎంతో విజ్ఞానాన్నిముందు జాగ్రత్తలను చేకూర్చుతుంది. స్త్రీల కార్యక్రమములో స్త్రీలకు సంబంధించి ఎన్నో మంచి విషయాలు తెలుపుతూ వారికి ఎంతో తోడ్పడుతున్నారు. తదువాక వివిధభారతిలో సోమవారం రస మంజరి సంగీత ప్రియ; మంగళవారం మధు మంజరి; బుధ వారం జానపద గేయాలు, భావలహరి; గురు వారం అభిరుచి; శుక్ర వారం చిత్ర మంజరి; శని వారం రాగరాగిణి మొదలగు సంగీత సాహిత్య కవితా భావనలు సినిమా పాటలు మొదలవి ప్రసారం చేస్తున్న ఆకాశవాణి ప్రసారికులకు మా అభినందనలు. ముందు ముందు కూడ ప్రజలకుపయోగ పడే చైతన్యవంతమైన కార్యక్రమాలు ప్రసారం చేస్తారని ఆశిస్తున్నాను.

చెరుకుపల్లి వెంకటేశ్వర రావు, రాజ్య లక్ష్మి, నెహ్రూ నగర్, పీవర్స్ కాలనీ, గుంటూరు.

మనవి

ఆర్యా 12-7-83 నుండి తెలుగు దేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అమ్మకం పన్ను చాలా అన్యాయం. రూపాయికి 40 పైసలు సేల్సు టాక్సు వేయుట వైన్ డీలర్లకు చాలాఇబ్బందిగా యుంది. త్రాగే వారు కూడాచాలా ఇబ్బంది పడుతున్నారు. ఆయన ఎన్నికల ముందు చేసిన వాగ్దానములలో ఒకటి మాత్రం నెరవేర్చారు అది కిలో బియ్యం 2రూపాయలకుఅమ్మించటం. మిగతా నిత్యావసర వస్తువులు కొనటానికి సామాన్య బీద ప్రజలకు అదుపులో లేకుండా పోతున్నాయి. పిల్లల మధ్యాహ్న భోజనం స్కూలు తెరిచి 2 నెలలు కావస్తున్నా ఆ ప్రసక్తి రావటం లేదు. పేద ప్రజలకు కావలసిన ప్రతి వస్తువు కొనటానికి అదుపులో లేకుండా పెద్ద ఎత్తున ధరలు పెరిగిపోయాయి. ఆర్. టి. సి. రేట్లు పెంచం అన్నారు. కానీ పెంచటం తప్పలేదు. చాల మంది ప్రజలు శ్రీ యన్. టి. రామారావు గారు తమ పార్టీ అధికారం లోనికివస్తే నిత్యావసర వస్తువులు రేట్లు తగ్గించి అన్నీ మాకు అందుబాటులో ఉండేలా చేస్తామని అన్నారు కాని ఇపుడు అన్నీ రేట్లు పెంచేశారు అని ఆశ్చర్య పడుతున్నారు. వైన్స్ అమ్మకం మీద సేల్స్‌టాక్సు 40 పైసలు కాకుండా ఇంకా తగ్గించి ఇట్లు త్రాగే వార్కి ఇట్లు అమ్మే వార్కి న్యాయంగా ఆలోచించి శాంతియుతముగా పరిష్కరించవలసినదిగా తెలుగు దేశం ప్రభుత్వ పార్టీని కోరుచున్నాను.

కాసాని పార్థ సారథి మండపేట

బద్ధుడు కాపర్కర లేడు

ఆర్యా, ఆంధ్రపత్రిక లేఖలలో ప్రచురింపబడిన ఆకొండి రాజారావు పిఠాపురం వారి లేఖను చదివితిని. ప్రజలచే స్నుకోబడ్డ శాసనసభ్యుడు పార్టీ డిక్టేటరు షిప్పునకు గాని, పార్టీ అధ్యక్షునికి గాని బద్ధుడై యుండ నక్కర లేదని వ్రాసినారు. ఇది సరయినదే. కాని మన దేశంలో యున్న ప్రజాస్వామ్యం ప్రకారము 99 శాతము పార్టికి శాసన సభ్యుడు కాని. పార్లమెంటు మెంబరు గాని పార్టీకే బద్ధులవుచున్నారు. వీరు స్వతంత్రంగా ఆలోచనలు చేయుటకు సాహసించలేకపోవుచున్నారు.

యం డి. షకీల్, 14 — 80 ముస్లిమ్ స్ట్రీట్, అకివీడు-534 235.

తానొకటి తలచిన

ఆర్యా దైవ మొకటి తలచెనను సామెత ప్రకారం ప్రతి విద్యార్థిలోను అనందము కంటే ముందు ఏదోశే అధికమయ్యెను. పదవ తరగతివిద్యార్థి మొదలు డిగ్రీ విద్యార్థుల వరకుఅనగా మంచిగా చదువు విద్యార్థులకుతక్కువ మార్కులు, కష్టపడకుండా రాసే విద్యార్థులకు ఎక్కువ మార్కులుపడుచున్నవి. యిది అందరినీ ఉద్దేశించినది కాదు. మరి యిది అధ్యాపకుల లోపమో మరి ఎవరి లోపమో ప్రభుత్వమే నిర్ణయించాలి. ముఖ్యమంత్రి రామారావు పదవ తరగతి విద్యార్థులకు ఒకరకం గాను యింటర్ విద్యార్థులకు ఒకరకం గ్రేస్‌మార్కులగాను కలపడం న్యాయంకాదు. పాస్ అవుతారనే విద్యార్థులు ఫెయిల్ అవటము, ఫెయిల్ అవుతామనే విద్యార్థులు పాస్ అవడం జరుగుచున్నది. ముఖ్యమంత్రి రామారావు గారు ఒక సారి యిలా అన్నారు. విద్యను మెరుగు పరచాలని, విద్య అంగట్లో పెట్టి అమ్మే వస్తువు కాదని చెప్పారు అంటే యిదేనేమో. కావున వెంటనే విద్యార్థులకు తగిన న్యాయం చేకూర్చవలసినదిగా యిటు విద్యా శాఖ మంత్రిని, అటుముఖ్య మంత్రిని కోరుచున్నాము.

టి. వి. త్యాగరాజు, టి. రామచంద్ర రావు (టీచర్) కుమారుడు, 3-126, బ్రాహ్మణ వీధి, భద్రాచలం.

అభినందనలు

ఆర్యా, "ఆంధ్రపత్రిక"కు చుట్టూ "బోర్డరు"ను గీసి నందుకు మా హార్దికాభినందనములు. మాఅశ ఇన్నాళ్ళకు ఫలించినదని తృప్తి పడుతున్నాము.

వద్దెప్రసాద్, పార్థసారథి, బాబి, శివదేవుని చిక్కాలం-534 245.



యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

52వ సర్గ

తాడితస్తతయా తత్ర
గదయా భీమరూపయా
సకపిర్మారుత బలః
తం ప్రహారమ చింతయత్ 35

భీకరాకారమైన గద దెబ్బతగిలి హనుమంతుడు తండ్రిలాగా ఉప్పొంగాడు. వీణ్ణి ఇక ఉపేక్షించక కళ్ళు మూయించవలసిందేఅని అనుకున్నాడు.

ధూమ్రాక్షస్య శిరోమధ్యే
గిరిశృంగమ పాతయత్

ఇంకొక కొండశిఖరం విరిచాడు. నిదానించి చూశాడు పైనుంచి. సరిగా ధూమ్రాక్షుడి నడి తల మీద కొండ శిఖరం పడవేశాడు.

సవిహ్వ్య విశసర్వాంగః
గిరిశృంగేణ తాడితః 37

పపాత సహసా భూమౌ
వికీర్ణ ఇవ పర్వతః
ధూమ్రాక్షం విహతం దృష్ట్వా
హతశేషా నిశాచరాః
త్రస్తాః ప్రవివిశుర్లంకాం
వధ్యమానాః ప్లవంగమైః 37

అంతే శిఖరం దెబ్బతిన్నాడు ధూమ్రాక్షుడు. ఒడలంతా వడకుపుట్టింది. కళ్ళు తేలవేశాడు. విరిగిన కొండలాగక్రిందపడ్డాడు. తలపగిలిచచ్చి కింద పడిన ధూమ్రాక్షుణ్ణి చూసి చావగా మిగిలిన రాక్షసస్త్రీలు బెదిరి వెనుకంజ వేశాడు. వానరులు పైన పడి చావకొట్టనారంభించారు అదెబ్బలు తింటూ లంకలోకి పారిపోయారు.

సతువవనసుతో
నిహత్య శత్రుం
క్షతజవహా స్సురివశ్చా
సన్నాకీర్య
రిపు వధజనిత
శ్రమో మహాత్మా
ముద మగమత్
కపిభిశ్చ పూజ్యమానః 38

అలా పావని తీవ్రమైన పోరు సాగించి పగవాణ్ణి తెగనేసి నెత్రుబేర్లు పారిండుదా. శ్రమ పడినట్లు కొంచెం మార్పు కనిపిస్తూంది శరీరములో. మహాత్ముడు కనుక అదేదీ లక్ష్యపెట్టలేదు. వానరులు అనేక విధాల స్తుతిస్తూండగా అనందించి సాదరంగా అందరినీ చూశాడు.

ఇది 52 వ సర్గ

[సశేషం]

వినోదం

5-8-1983 శుక్రవారము

శక. సం. 1905 - శ్రావణం — 14

★ మేషం : బంధువులరాక, పెద్దల మూలంగా జరుగవలసిన పనులు సులభంగా నెరవేరటం, వస్తువులు ప

శ్రీలంకలో హత్యాకాండపై లోకసభలో ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

శ్రీలంకలో భారత సంతతివారి ఊచకోతను గురించి ఉప్పు తడాపికి లక్ష్యంగా ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేయాలని ఎల్.టి.టి.ఇ. సభ్యులు పట్టుబట్టారు. కాని వారిని బుజ్జగించి పోగలిగారు. హత్యలు చింతించదగినవని, అయితే ఈ విషయంలో ఏ విధంగా చెబితే దాను అలా నడుచుకుంటానని సభాపతి శ్రీ బలరాం జక్కర్ తెల్పారు.

శ్రీ మాదూతేవర్ (డి.ఎం.కె.) శ్రీ విదనేహోంపు గురించి విడిపూర్వకంగా మాట్లాడినప్పుడు సభ్యవ్యవహారాలు సరి సమిషాలేవు ప్రతిబింబిస్తాయి.

శ్రీలంక సంఘటనలు దిగ్భ్రాంతి గొలుపుతున్నాయని ఈ సమస్యలు చింతించవలసినవని పార్టీలతో సమిత్రం లేకుండా అందరూ ఈ వ్యవహారంపై చర్చ జరుపుకోవాలని ప్రొఫెసర్ ఎస్.జి. రంగా (కాంగ్రెస్ ఐ) అన్నారు.

సభాపతి: ప్రొఫెసర్ రంగా మాట లతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ సంఘటనలు చింతించ దగినవి. శ్రీలంకలో జరిగిన అమానుషమైన హత్యలు, అటి సంఘటనలను పట్టించడానికి మాటలు చాలడం లేదు. ఈ సమయంలో ప్రజలు, మనం బాధపడ్డాడే.

విదేశాంగ మంత్రి శ్రీలంకలోని పరిణామాల గురించి సభకు చెబుతూ ఉంటారని ఉప్పటి పరిస్థితిపై అయిన బిన్నకటన చేస్తారని సభాపతి తెల్పారు.

సభ్యులు ఈ సంఘటనలను ఒక తీర్మానం రూపంలో ఇండియాలను ప్రొఫెసర్ ఎస్.ఎన్. చక్రవర్తి (సి.పి.ఎం.) సూచించారు.

శ్రీలంకలోని సంఘటనలను వర్ణించడానికి తీ సూయా తేవర్ తోక్కిం కలిగి గుంపుకున్నప్పుడు సభాపతి తన వత్తరం ఏమీ లేదని, సభ ఎలా నిర్ణయిస్తే అలా నడుచుకుంటానని చెప్పారు.

శ్రీలంకలోని తమిళుల తరఫున పట్టి విరసగా తమిళనాడులో 20 మందికి పైగా ఆత్మాహుతి చేసుకొన్నారని శ్రీ సి.టి. దండపాణి (డి.ఎం.కె.) తెలారు. ఇలా ఆత్మాహుతి చేసుకున్న వారి వల్ల గొంపయోజనం ప్రయోజనాల సమయాన్ని రద్దు చేయాలని అయన కోరారు.

ఈ దశలో శ్రీ తేవర్ శ్రీలంక అధ్యక్షుని గురించి హీనంగా మాట్లాడారు. శ్రీ తేవర్ వ్యాఖ్యానాలను సభాపతి రికార్డుల నుంచి తొలగించివేశారు.

సభ్యులు సంతాపాన్ని ప్రకటించాలని డాక్టర్ స్వామి సూచించారు. సభ్యుల మనోభావాలను పట్టుత్వానికి తెలియజేయాలని శ్రీ ఇంద్రజిత్ గుప్తా (సి.పి.ఐ.) సభాపతిని కోరారు. సభ ఎలా చేయమంటే అలా చేస్తానని సభాపతి చెప్పడంతో ఈ వ్యవహారం అక్కడితో ముగిసింది.

యు.జి.సి.నుండి కాకతీయ యూనివర్సిటీకి రు. కోటి

వరంగల్, ఆగస్టు 4:

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ శాఖలను అభివృద్ధి పరిచేందుకు ఒక కోటి నలభై తొమ్మిదివేల రూపాయలను మంజూరు చేసినట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీ వానుదేవ్ తెలిపారు.

విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో శ్రీ వానుదేవ్ ఈ విషయాన్ని తెలుపుతూ- కొన్ని నిర్మాణాత్మక పనులను కార్యరూపంలో పెట్టేందుకు రు. 19 లక్షల 50 వేలు కేటాయించినట్లు తెలిపారు. 4-5 లక్షలను వస్తున్నాయని పేర్కొన్నారు.

తాము విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం యు.జి.సి. కి సమర్పించిన 85 లక్షలు అడిగితే అంతకన్నా ఎక్కువ నిధులను మంజూరు చేసినందు విశేషమని ఆచార్య వానుదేవ్ తెలిపారు. పరిశోధన జీవితకాలం, బోధనలో ఇండస్ట్రియల్ సైకోలాజీ, ఎక్స్‌పెరిమెంటల్ ఎంబియాలజీ, న్యూక్లియర్ పార్టికల్ ఫిజిక్స్, సెలులర్ జీవన్‌లో రేడియోటెక్నికల్ ఫిజిక్స్, గణితంలో గణాంకశాస్త్రం, రసాయన శాస్త్రంలో పాలిమర్ రసాయనశాస్త్రంలో కోర్సులు మొదలైనవి బైయోటెక్నాలజీ. వాటి అభివృద్ధిలో ఎం.బి.ఎ కోర్సులను క్రొత్తగా ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

విశ్వవిద్యాలయం గ్రంథాలయాభివృద్ధికి హైదరాబాద్ యొక్క సూచించిన రెండు లక్షలు యు.జి.సి. మంజూరు చేసినట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. రూరల్ డెవలప్‌మెంట్ పర్సనల్ మేనేజ్‌మెంట్ డిప్లొమా కోర్సులు, పరిశ్రమ, రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ. కోర్సులు, ఎం.ఎడి కోర్సులు ప్రారంభించేందుకు యు.జి.సి. అనుమతి లభించిందని చెప్పారు. హిందీ ఉర్దూ, ఎల్.ఎల్.ఎం పర్యవేక్షణ, సంస్కృతం కోర్సులు ప్రారంభించవలసిందని గతంలో ప్రకటించినా అవి ఇప్పటికీ ప్రారంభం కావడం లేదని అని శ్రీ వాసుదేవ్ వ్యక్తి పరిగిన ప్రశ్నకు జవాబు ఇచ్చారు. హిందీ, ఉర్దూలలో ఎం.ఎ. కోర్సులు ఏర్పాటు చేయడంకు తాము తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో 11 మంది ప్రొఫెసర్లు, 50 మంది రీడర్లు, 135 మంది లెక్చరర్లు వున్నారని, 13 వేల మంది విద్యార్థులతో రెండు వందల ఎనభై మంది ఉద్యోగులు పరిశోధన చేస్తున్నారని శ్రీవానుదేవ్ తెలిపారు.(వి)

లంచం పట్టిన గిడ్డంగి సంస్థ మేనేజరు అరెస్టు

చండీగఢ్, ఆగస్టు 4:

పంజాబ్‌లోని నాభాపట్ట కేంద్ర గిడ్డంగిసంస్థ మేనేజరు రాజేశ్‌కుమార్ ఒక రైతు నుండి కంట్రాక్టరువద్దనుండి రు. 1000 లంచం తీసుకుంటుండగా సి.బి.ఐ. అధికారులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేశారు.

ఇన్‌శాట్-1బి ప్రయోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

శేషకేతనే నుంచి ఇన్‌సాట్-1బి ఉపగ్రహాన్ని స్పేస్ షటిల్ ద్వారా 'నాసా' ప్రయోగిస్తుందని దానికయ్యే ఖర్చును భారత్ చెల్లిస్తుందని అంతరిక్షశాఖ సహాయ మంత్రి శ్రీ కేసరీపాటిల్ అన్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 4

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:	
మసూరి పాతది	రు. 345.00
కొంత పాతది	రు. 250.00
కొన్నలు చెల్లని	రు. 190.00
పల్చని	రు. 140.00
మైక్కు కొన్న రకాలు	రు. 200.00
దాగులు	రు. 150.00
పప్పులు	రు. 135.00
కొబ్బరి బచ్చి	రు. 330.00
పర్వతి	రు. 265.00
కనగలు	రు. 310.00
వంటనూనెలు	
పొట్టిని	రు. 920.00
కొబ్బరి	రు. 850.00
మిర్చి చెట్టకం	రు. 520.00
ఉల్లిపాయలు	రు. 130.00
ధనియాలు	రు. 500.00
చింతపండు	రు. 350.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 375.00
నిజామాబాద్ రకం	రు. 275.00
ఆముదాలు	రు. 525.00
నువ్వులు	రు. 825.00

10 కిలోల కూరగాయల ధరలు

హిస్సాంగళతో:	
బంగాళాదుంపలు	రు. 22.00
ఉల్లిగడ్డలు	రు. 42.00
బెండకాయలు	రు. 18.00
వంకాయలు	రు. 10.00
పచ్చిమిర్చి	రు. 14.00
బట్టిమండి:	
బంగాళాదుంపలు	రు. 24.00
ఉల్లిగడ్డలు	రు. 25.00
బెండకాయలు	రు. 19.00
వంకాయలు	రు. 7.00
పచ్చిమిర్చి	రు. 9.00
పప్పు అరకిలోవట్టు గల	రు. 25.00
మొలకెత్తిన పప్పు	రు. 40.00
యూపిల్స్:	
మహారాజా	రు. —
రాయల్ టెట్‌పియస్	రు. 170.00
వల్ల ద్రాక్ష	రు. 4.00

పెండ్లి, భంగారు ధరలు

బొంబాయి, ఆగస్టు 4

పెండ్లి ఆరంభ ధర	రు. 3475.00
ముగింపు ధర	రు. 3470.00
స్టాండర్డు బంగారం	రు. 1815.00
ముగింపు ధర	రు. 1810.00
24 కారట్ల బంగారం	రు. 1664.00
ముగింపు ధర	రు. 1659.00

అమ్మాత్‌సర్, ఆగస్టు 4:

షహీద్ ఉధమ్ సింగ్‌నగర్‌లో గుర్తు తెలియని ముగ్గురు తీవ్రవాదులు గుజ్జన్ సింగ్ అనే 25 సంవత్సరాల కిరాణా కొట్టుపై దాడిచేసి అతడిని చంపివేశారు.

దరలు, పన్నులు, మానవబంగాలు-వీటిలో ప్రభుత్వం దేనిని అదుపు చేసింది?

కరీంనగర్, ఆగస్టు 4

రాష్ట్రంలో భావికి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలం చెందిందని రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శాసనమండలిసభ్యుడు శ్రీ పి.వి. నరసింహారావు విమర్శించారు.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలో సామాన్య మానవునిమీద భరించరానటువంటి భారం పడిందంటూ అన్యాయం పన్ను బస్సుచార్జీలు, పాలధర, వినోదం పన్నులు గణనీయంగా పెరిగాయని ఆయన అన్నారు.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిందని, బలహీన వర్గాలు, శ్రీలమీద అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకునేవారు లేరని ఆయన అన్నారు.

రాష్ట్రంలో 1980 సంవత్సరాలలో 189 మానభంగాలు జరుగగా 1981లో 171, 1982 లో 229, 1983 లో ఆరునెలల కాలంలో 176 మానభంగాలు జరిగాయని శ్రీ చలపతిరావు పేర్కొన్నారు.

రాష్ట్రంలో పి.పి.ఎం. - ఎల్. పార్టీ ఆగడాలు రోజు రోజుకు మితిమీరుతున్నాయని, వాటిని అదుపు చేయకపోతే ఘోర పరిణామాలు సంభవించే అవకాశం ఉందన్నారు.

భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ కార్యవర్గ సమావేశం వచ్చే నెలలో కరీంనగర్‌లో జరుగనున్నట్లు ఆయన తెలిపారు.

మధ్యాహ్నభోజనం పథకానికి స్వస్తి?

వరంగల్, ఆగస్టు 5:

మధ్యాహ్నభోజన పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఎత్తివేసే అలోచనలో వుందని, కొందరికి మాత్రమే బియ్యాన్ని రెండు రూపాయలకు కిలో చొప్పున పేదలకు జరుపుతున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం పాఠశాలలో 11 మంది ప్రొఫెసర్లు, 50 మంది రీడర్లు, 135 మంది లెక్చరర్లు వున్నారని, 13 వేల మంది విద్యార్థులతో రెండు వందల ఎనభై మంది ఉద్యోగులు పరిశోధన చేస్తున్నారని శ్రీవానుదేవ్ తెలిపారు.(వి)

ఈనెల 11-న శాసనమండలి సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 4

ఈ నెల 11-న శాసనమండలి సమావేశాన్ని గవర్నర్ శ్రీ శి.వి. అబ్రహాం సలహాదారని, మంత్రివర్గం ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఆర్.టి.సి.బస్సుబోల్తా 25మందికి గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 4:

నల్గొండజిల్లా, సుధాపూర్ గ్రామంవద్ద గురువారం ఆర్.టి.సి బస్సు తోల్పడి 25 మంది గాయపడ్డారు. వారందరిని నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు.

ఎంసెట్ ఫలితాలలో మరో ఉన్నతాధికారి

హైదరాబాద్, ఆగస్టు 4:

రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ ఉపకేంద్ర సర్కిల్ సబ్‌డివిజనల్ అకౌంట్స్ అధికారి శ్రీ ఎం. సత్యనారాయణ కార్యాలయాన్ని, వీరాపట్నం, వాలకొండ, రాజమండ్రిలో అవినీతి నిరోధకశాఖ (ఎ.సి.బి.) అధికారులు ఒకేరోజు దాడులు జరిపారని ఎ.సి.బి. డైరెక్టర్ శ్రీ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ సత్యనారాయణకు ఇళ్లస్థలాలు, బ్యాంక్ డిపాజిట్లు, నగలు, నగదు ఇతర రూపాల్లో ఆదాయానికిమించి ఆస్తిపన్నట్టు పోలీసు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని డైరెక్టరు ప్రకటించారు.

14 న ఎం.బి.బి.ఎస్, బి. డి. ఎస్. ప్రవేశ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 4:

ఎం.బి.బి.ఎస్. బి.డి.ఎస్. మొదటి సంవత్సరం కోర్సులలో చేరదలచిన అభ్యర్థులకు ఈ నెల 14న (ఆదివారం) ప్రభుత్వ వైద్య కళాశాలలోనూ ప్రవేశ పరీక్షలు జరుగుతాయని హార్టికల్చర్ అధికారి అభ్యర్థులు రెండు రోజులకు ముందుగా అనగా ఈ నెల 12, 13 తేదీలలో అయా మెడికల్ కాలేజీల నుంచి పొందవచ్చునని వైద్యవిద్యాశాఖ డైరెక్టరు శ్రీ సి. రాజారాం మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

కర్నూలు జిల్లాలో కల్లు, సారా పాటు ద్వారా రు. 15 కోట్లు

కర్నూలు, ఆగస్టు 4:

1982-83 సంవత్సరంలో కర్నూలు జిల్లాలో కల్లు, సారా వేలంపాట ద్వారా రు. 15 కోట్లు, 31 లక్షలు ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందని, 83-84 వ సంవత్సరానికి గత సంవత్సరంకంటే ఎక్కువమొత్తం వస్తుందని అక్కడున్న ఇరుకు స్థానాలు పర్చేస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. బాలయకుందారావు ఇక్కడ తెలియజేశారు.

1983-84 వ సంవత్సరం వేలం పాటలో ఈ నెల 20 వ తేదీన కర్నూలులో, 22 వ తేదీన అనంతపురంలో, 25 వ తేదీ కడపలోను, 28 వ కర్నూలులోను ప్రారంభం కాగలవని అయన అన్నారు.

ఈ వేలం పాటలు మొదలైన తేదీ నుండి 6 రోజులపాటు జరుగుతాయని అయన అన్నారు. (కం)

లంబోదరం అభినందన

కర్నూలు, ఆగస్టు 4:

ప్రభుత్వ ఉద్యోగులు జరిపిన 19 రోజుల సమ్మె విజయవంతంగా ముగిసిన సందర్భంగా కర్నూలు జె.సి. ఎ.యు. నాయకుడు శ్రీ పి. లంబోదరం అధ్యక్షతన ఖజానా నాయకులకు, ప్రభుత్వ నాయకులకు, కర్మచారి సంఘాలకు, పోలీసు సిబ్బందికి, ప్రజలకు అభినందనలు తెలిపారు. (కం)

విజయభాస్కరరెడ్డి రాక

హైదరాబాద్, ఆగస్టు 4:

కేంద్ర సమ్మిళిత, రవాణా శాఖల మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి శుక్రవారం సాయంత్రం 5.45 గంటలకు ఢిల్లీ నుండి యిక్కడకు వస్తున్నారు. 11 వ తేదీన అయన యిక్కడి నుండి వెళ్ళిపోతారు. ఇక్కడ అమీర్‌పేటలోని తన ఇంటిలో బస చేస్తారు.

సభలు-సమావేశాలు

టి.టి.డి. హిందూ ధర్మపరిషత్ సంస్థ వారు సాయంత్రం 6.30 గ ంటలకు విజయనగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో, గిరిజాకల్యాణము హరికథను ఏర్పాటు చేశారు. కథకులు శ్రీ డి. భూర్యనారాయణ భాగవతో

★ ★ ★

శ్రీ శృంగేరి శంకర మఠంలో పారాయణ త్రిగ 6-30 గంటలకు డా॥ దిశాకర్ల వెంకటావధానిచే ఆధ్యాత్మిక ప్రవచనము.



నగరంలో మంచి రద్దీ ప్రాంతాలలో ఒకటయిన లిబర్టీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసు కనుపించడమే అపురూపం.

ఉన్నతాధికారులను పదవీ ప్రభ్రష్టులను చేసిన తొలి సమ్మె

(ఆంధ్రప్రభ విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత రాష్ట్రంలో ఎన్.జి.ఓ.లు కట్టిన ఎనిమిది సమ్మెలలోనూ తొమ్మిదిగా 19 రోజుల పాటు సమ్మె అమిత్రమైన కన్నా తొలి యుద్ధంగా జరిగింది. గతంలో ఏ ప్రభుత్వమూ తలపెట్టని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రచార యుద్ధం అరంభించి సమ్మెకాలి. ప్రభుత్వం దమనవిధానం దగ్గ లేదు, ఉద్యోగులు కూడా హింసాకాండకు పూనుకోలేదు.

ఆంధ్రప్రదేశ్ 1956 లో ఏర్పడిన తర్వాత పదకొండేళ్ల వరకు సమ్మె జరిగేదే జరగలేదు. ఇప్పటివరకు పాలూ హక్కు సెలవులు, ధర్నాలే అందోళన రూపాలుగా వుండేవి. అంబుల పొదిలోని బిరబిరాణంగా 1967 లో ఎన్.జి.ఓ.లు సమ్మెను ప్రయోగించారు. జనవరి 9 వరకు ఆరు రోజులే సాగిన ఈ సమ్మెలో తెలంగాణా, ఆంధ్ర ఎన్.జి.ఓ.లు పాల్గొన్నారు. సెకండరీ ఉద్యోగులు సమ్మె చేయలేదు.

ఇప్పటికీ తెలుగునాట ఉద్యమాలు సూర్యరశ్మిగా తెలంగాణా ఉద్యోగులు 1969 మార్చి, ఏప్రిల్ నెలలో 39 రోజులు సమ్మె చేశారు.

మూడవ సమ్మె 1970 మార్చి, ఏప్రిల్‌లో ఆర్థిక కొరకల కొరకు 21రోజులు సాగింది. ఈ సమ్మెలో ఆంధ్ర సచివాలయ ఎన్.జి.ఓ. సంఘాలు పాల్గొన్నాయి. తెలంగాణా ఉద్యోగులు సమ్మె చేయలేదు.

అన్నిటికన్నా హింసాత్మకమైన సమ్మె 1971 ఏప్రిల్ నుంచి జూన్ వరకు 56 రోజులపాటు కొనసాగింది. ఈ సమ్మెలో ఆంధ్ర, తెలంగాణా, సచివాలయ ఉద్యోగులు అంతా పాల్గొన్నారు. ఈ సమ్మె కాలంలో ఉద్యోగులు "జైళ్ళు నింపండి" "144వ సెక్షన్‌నిరక్షించండి" "అరెస్టయితే జైలుబద్దకండి" వంటి ఉద్యమాలు నడిపి వేలాదిగా అరెస్టయారు. అలా దెబ్బలుతిన్నారు, తిరువతలో పోలీసు కాల్పులలో కుటుంబరావు, ఇంటినారాయణ అనే ఎన్.జి.ఓ వాయలుకు మరణించారు.

అన్నిటికన్నా దీర్ఘకాలం సమ్మె జరిగింది. ముల్కీరూల్స్‌కు, తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దుకు ఆంధ్ర, సచివాలయ ఎన్.జి.ఓ.లు నాలుగు లక్షల మంది 1872 డిసెంబర్ నుంచి 1973 మార్చి వరకు మొత్తం 114 రోజులు సమ్మె చేశారు. తిరిగొచ్చాక ఉద్యోగులు ఇన్ని రోజులు సమ్మె చేయడం ప్రపంచ చరిత్రలోనే అదనపు. ఈ సమ్మె ఫలితంగా ముల్కీ నిబంధనలు రద్దయాయి. శ్రీ అంజయ్య ముఖ్యమంత్రిగా తొలగి, 1980 డిసెంబర్‌లో నాలుగు రోజులు ఎన్.జి.ఓ.ల సమ్మె చేశారు. ఉన్నిటికన్నా తక్కువ రోజులు జరిగిన సమ్మె ఇదే. తరిగి 1982 డిసెంబర్‌లో ఆంధ్ర ఎన్.జి.ఓ.లు పది రోజులు సమ్మె చేశారు. ఇంటి ఉద్యోగులు ఏడవ సమ్మె.

ఎనిమిదవ సమ్మె 1983 జూలై 15 అర్ధరాత్రి నుంచి ఆగస్టు 3 వరకు సాగింది. ఈ సమ్మె వల్ల ప్రభుత్వ పథకాల కార్యక్రమాన్ని పరిపాలన మరచి శ్రీ రామన్న. వ్యయభారం కార్యక్రమాన్ని పదవి నుంచి శ్రీ ఎం. ఎస్. రావును తొలగించారు. ఎన్.జి.ఓ.లకు మద్దతు ప్రకటించిన ఆప్ ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ప్రసాదరావును సస్పెండ్ చేశారు. 1971 తర్వాత పన్నెండేళ్లకు ఆంధ్ర, తెలంగాణా, సచివాలయ ఉద్యోగులు కలసి మళ్లీ ఐక్యంగా ఈ సమ్మెలో పాల్గొన్నారు.

ఈ ఎనిమిది సమ్మెలలో గతంలో ఎప్పుడూ ప్రభుత్వం ఇంత నిగ్రహం, ఓర్పు ప్రదర్శించలేదని 1971 లోను, 1972 లోను రెండుసార్లు కలిసి దాదాపు ఆరు నెలల కాలం ఉద్యోగుల సమ్మె నడిపించిన ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఐ.వి. రామకృష్ణారావు చెప్పారు.

విదేశీ హస్తం ఉంది కాని చెప్పరట

కొలంబో ఆగస్టు 4:

భారత్ శ్రీలంకకు మిత్రదేశమేనని శ్రీలంక ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు. శ్రీలంకలో జరిగిన జాతికలహాలు వెనుక వున్న "విదేశీహస్తాల" ఏదో వివరించవలసిందిగా అయన నిరాకరించారు.

పాశ్చాత్య దేశాలనుండి శ్రీలంకకైనిక సహాయం అర్థించడంలో "కొంతనిజం" లేకపోలేదని భారత విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి.వి నరసింహారావు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించమని ప్రసంగ పత్రికా విలేకరులు కోరగా అయన అందుకు నిరాకరించారు.

అయితే శ్రీ రావు ప్రకటన పైత్రి పూర్వకంగా చేసినదేనాలని ఒక బిబిసి విలేకరి ప్రశ్నించగా అయన కొలంబోలో విదామిది భారత్ పదాని శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీలంకపట్ల అత్యంత మైత్రీ భావం కలిగి ఉన్నారని అన్నారు.

అయితే వారి సమస్యలు వారికి ఉన్నాయని, భారత ప్రాధాన్యమెంటులో చేసిన ప్రకటనలు పంస్కారహితంగా వ్యాఖ్యానించరాదని, అని పార్లమెంటు లోని తమిళ సభ్యులను ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలను గుర్తుంచుకోవాలని శ్రీలంక మంత్రి శ్రీ అనందతిస్సాతిలక్ అన్నారు. శ్రీమతి గాంధీ పైత్రి మైత్రీ పూర్వకమైనదేనని చెప్పారు.

అమెరికా, ఇజ్రాయిల్, పాకిస్తాన్, బాంగ్లాదేశ్, సుంచి సైనిక సహాయాన్ని కొలంబో అర్థించిందన్న శ్రీ రావు ప్రకటనకు ప్రస్తావించి, వాటిలో చివరి రెండు దేశాలూ ఢిల్లీలోని తమ దౌత్య కార్యాలయం ద్వారా దానిని తిరస్కరించాయన్నారు.

భారత్ దండయాత్ర చేస్తుందన్న భయంతో శ్రీలంక ఇతర దేశాల సైనిక సహాయాన్ని అర్థించడం అనే ప్రశ్నే లేదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. "మాది స్వతంత్ర దేశం, అన్ని దేశాలూ మిత్రదేశాలుగానే పరిగణిస్తాం, తమిళ జాతి కలహాల వెనుక అన్న "విదేశీ హస్తం" ఏదో చెప్పం" అని అయన అన్నారు.

అయితే కొలంబోలో ఏదేశం దౌత్య కార్యాలయం కార్యకలాపాలనైనా మీరు వ్యాఖ్యానించరాదని, అని పార్లమెంటు సభ్యులు ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలను గుర్తుంచుకోవాలని శ్రీలంక మంత్రి శ్రీ అనందతిస్సాతిలక్ అన్నారు. శ్రీమతి గాంధీ పైత్రి మైత్రీ పూర్వకమైనదేనని చెప్పారు.

అమెరికా, ఇజ్రాయిల్, పాకిస్తాన్, బాంగ్లాదేశ్, సుంచి సైనిక సహాయాన్ని కొలంబో అర్థించిందన్న శ్రీ రావు ప్రకటనకు ప్రస్తావించి, వాటిలో చివరి రెండు దేశాలూ ఢిల్లీలోని తమ దౌత్య కార్యాలయం ద్వారా దానిని తిరస్కరించాయన్నారు.

భారత్ దండయాత్ర చేస్తుందన్న భయంతో శ్రీలంక ఇతర దేశాల సైనిక సహాయాన్ని అర్థించడం అనే ప్రశ్నే లేదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. "మాది స్వతంత్ర దేశం, అన్ని దేశాలూ మిత్రదేశాలుగానే పరిగణిస్తాం, తమిళ జాతి కలహాల వెనుక అన్న "విదేశీ హస్తం" ఏదో చెప్పం" అని అయన అన్నారు.

అయితే కొలంబోలో ఏదేశం దౌత్య కార్యాలయం కార్యకలాపాలనైనా మీరు తరిచెట్టి చూస్తున్నా అని ప్రశ్నించగా దౌత్య కార్యాలయ కార్యకలాపాలను ప్రదేశం కలిపిచెట్టి చూస్తూనే ఉంటుం దని అయన అన్నారు.

తమిళ నిర్వాసితులను తక్షణ తాప్పాకు పంపేందుకు భారత్ పంపే నౌకల అవసరం లేదని శ్రీలంక మంత్రి సూచించారు. దానికి పేరేమార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు.

శ్రీలంక అభ్యర్థన

శ్రీలంకలోని లక్ష మంది నిర్వాసితులకు నిత్యావసరాలు సమకూర్చేయవలసిన కొలంబో అభ్యర్థనను భారత్ పంపిస్తోందని విదేశ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

గోధుమ పిండి, బట్టలు, పాలపొడి వస్తువులున్నాయి. జిన్నాలలో ఎదిలవుంచిన చేపలు, మాంసం, వంట సూనెలు, మందులు, విటమిన్‌లు, దుస్తులు, పప్పులు, క్రిమి సంహారకాలు లాంటి సహాయాన్ని త్వరగా అందచేసే ఏర్పాట్లు గురించి అలోచిస్తున్నామన్నారు.

సాధ్యమైనంత త్వరలో అభివృద్ధి సంస్థ సాధించిన ప్రగతి: ఎం. డి. వివరణ

(ఆంధ్రప్రభ విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 4:

రాష్ట్రప్రభుత్వ సీటిపాడుదల అభివృద్ధి సంస్థ 1982-83లో నూతన దృక్పథం అనుసరించడం ద్వారా అంతకు ముందు సంవత్సరాల కంటే ఎక్కువగా గణనీయమైన ప్రగతి సాధించుకుందని ఈ సంస్థ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి తెలియజేశారు.

నిరంతర దుర్భిక్ష పీడిత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాకొక్క నమూనా పథకాన్ని ఎన్నుకొని క్షుణ్ణంగా సర్వేలు జరిపి, అక్కడి అవసరాలను బట్టి కనీస పథకాలను మంజూరు చేయడం ఈ సూతన దృక్పథం ఉద్దేశ్యం. వరి కాలాన్ని బట్టి పథకాలు గ్రహించగా, పైపేటు లిఫ్టులను పటిష్టపరిచడం కూడా ఈ సంస్థ ప్రగతికి దోహదం చేసింది.

బహుదా పెన్నార్ ఇతర నదీతీరాలలో చెరువులు ఇన్ పెట్టేటేమ్ పథకాలు పథకాలను ఈ సంస్థ మంజూరు చేసి అమలు చేస్తున్నది. ఈ పనులు 20వేల మంది 45 వేల ఉపి.హెచ్.పి.టి.పి పంపులు తున్నాయి. ఈ పథకాలన్నీ దుర్భిక్ష ప్రాంతాలలో మంజూరు చేసిన పథకాలు కాబట్టి అ ప్రాంతాలకు కాస్త్వరంగా దుర్భిక్షం నుంచి రక్షణ లభిస్తుంది. పూర్వం నడుల నుంచి అనేక కాల్వలు నేడ్యాపకి పోయి అదిలేవి. గ్రామ రాజకీయాలవల్ల. ఈ తరహావారి నిర్మాణం వల్ల ఎగువ ప్రాంతాలలో అనుకట్టలు కట్టడం వల్ల దిగువ కాల్వలు ఎండిపోయాయి. ఇవి ఫిల్టరేషన్ పాయింట్లు ఏర్పాటు చేసి, కాలువలకు నీటిని పంపడం ద్వారా కలిసిన వ్యయంతో పేలాది ఎకరాలకు నిరంతరం నీటి పారుదల సౌకర్యం కల్పించవచ్చునని అయన అయన పేర్కొన్నారు.

నిరంతర కార్యక్రమాలతో ఈ సంస్థ వ్యయం 1980-81 లో రు. 285 లక్షలు, 1981-82 లో 247 లక్షలు కాగా, 1982-83 లో అది రు. 717 లక్షలకు పెరిగిందని అయన తెలిపారు.

1982-83 సంవత్సరపు వ్యయంలో ఎస్.టి. ఇరిగేషన్ పథకాలకు రు. 523 లక్షలు, గొట్టపు బావులకు రు. 126 లక్షలు, స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ క్రింద రు. 189 లక్షలు దుర్భిక్ష ప్రాంతాల సహాయ కార్యక్రమాల క్రింద రు. 132 లక్షలు, నాగార్జునసాగర్ ఎడమ కాల్వల క్రింద 18 పనికార్యక్రమాలు ఇరిగేషన్ పథకాలకు రు. 150 లక్షలు ఖర్చు చేశారు.

1983-84 సంవత్సరానికి తమ సంస్థ రు. 26 కోట్లు ఖర్చు చేయాలని తలపెట్టినట్లు అయన తెలిపారు.

పాధ్యమైన చోటల్లా నేడ్యపు సీటిపారుదల పథకాలను మంచినీటి సరఫరా పథకాలతో కలిపి వాడిపట్టు తగ్గించడానికి తద్వారా మనుష్య శక్తిని రక్షించుకుంటామని, నీటివల్ల ఆర్థిక వనరులు తగినంత తగ్గేలా చేయడం లక్ష్యంతో కూడా ప్రయోజనం లభిస్తుందని అయన పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో మోడాంగి గ్రామంలో నేడ్యపు సీటిపారుదలకు ఉద్దేశించిన గొట్టపు బావిని మంచినీటి పథకంతో కలిపి ఓవర్ హెడ్ రిజర్వాయర్ కట్టడంవల్ల మంచి నీటి పథకాన్ని అమలు జరుపుతూ అదేవిధంగా పాలమూరు జిల్లా రు. 50వేలకు తగ్గిపోయిందని. ఈ పథకం క్రింద గ్రామస్థులకు 12కొళాయిలను ఏర్పాటు చేస్తున్నారని శ్రీ ఎ.వి. ఎస్. రెడ్డి తెలియజేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

స్వయంవరం - వెంకటేశ్, తిరుమల
మిరాడీక్స్, సత్యం, భిమల్
ప్రభాస్, ర



ఎడిట్: రవి పాటిల్. కైలాసం: భాగ్యలక్ష్మీ ఫిలిమ్స్ కైజిగ్. విజయలక్ష్మీ పిక్చర్స్ తూ॥గోదావరి శ్రీ విజయలక్ష్మీ ప॥గోదావరి. ఉషా పిక్చర్స్

ఆంధ్రా యూనివర్సిటీ పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులలో ప్రవేశం (1983-84)

ఇంజనీరింగ్ కళాశాలలో ఈ దిగువ తెలిపిన పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులలో ప్రవేశానికి నిష్ణాతులైన పౌరులనుండి

దరఖాస్తులు కోరబడుచున్నవి

1. అఫర్ చేయబడిన కోర్సులు :

A. ఎమ్.ఇ. (3 సెమిస్టర్లకోర్సు)

i) సివిల్ ఇంజనీరింగ్ : a) స్ట్రక్చరల్ స్టడీస్ మరియు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ b) స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ c) హైడ్రాలిక్ ఇంజనీరింగ్ / కోస్టల్ మరియు పోర్టుల్ ఇంజనీరింగ్ d) సాయిల్ మెకానిక్స్ మరియు ఫౌండేషన్ ఇంజనీరింగ్

ii) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్: a) కంట్రోల్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ b) పవర్ సిస్టమ్స్ ఇంజనీరింగ్

iii) మెకానికల్ ఇంజనీరింగ్: a) మిషిన్ ఇంజనీరింగ్ b) ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ c) హీట్ ఇంజనీరింగ్

iv) మెరైన్ ఇంజనీరింగ్ — మెరైన్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ హాండ్లింగ్

B. దిగువ తెలిపిన ఎలక్ట్రిక్స్‌లో కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎమ్.టెక్ (3 సెమిస్టర్ల కోర్సు)

a) ఎలక్ట్రో—కెమికల్ ఇంజనీరింగ్.
b) పెట్రోలియం రిఫైనరీ ఇంజనీరింగ్.
c) కోరోషన్ ఇంజనీరింగ్
d) ఎనర్జీ ఇంజనీరింగ్.
e) ప్రాసెస్ డైనమిక్స్ మరియు కంట్రోలు
f) రియాక్షన్ ఇంజనీరింగ్.

C. మినరల్ ప్రాసెస్ ఇంజనీరింగ్‌లోఎమ్.టెక్ (3సెమిస్టర్లు కోర్సు)

D. a) ఎమ్.ఎస్.సి. జియో ఇంజనీరింగ్ (1 సం. కోర్సు)
b) ఎమ్.ఎస్.సి. రిసోర్స్ డెవలప్‌మెంట్ టెక్నాలజీ (2 సం. కోర్సు)

E. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పి. జి. డిప్లమో, (స్థానికంగా ఉద్యోగం చేస్తున్నవారికి 1 సంవత్సరం సాయంకాలం కోర్సు)

F. ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్‌లో ఎమ్.ఎస్.సి. స్థానికంగా ఉద్యోగం చేస్తున్నవారికి 2 సంవత్సరముల సాయంకాలం కోర్సు)

G. టెక్స్‌టైల్‌లో ఎమ్.టెక్.

II. ప్రవేశానికి అర్హతలు :

ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ ఏప్టిట్యూడ్‌పరీక్షను(GATE) లో అర్హతసాధించుటతోపాటు అభ్యర్థులు ప్రవేశానికి ఈ దిగువతెలిపిన అర్హతలు కలిగి ఉండాలి.

A. i) ఎమ్. ఇ. డిగ్రీ కోర్సులో ప్రవేశానికి అభ్యర్థులు ఈ యూనివర్శిటీ బి. ఇ. డిగ్రీ లేదా దానికి సమానంగా గుర్తించ బడిన పరీక్షలు కనీసం 55శాతం మార్కులలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్. సి./ఎస్.టి అభ్యర్థులైతే కనీస మార్కులు 50 శాతం.

ii) ఎమ్. టెక్. డిగ్రీకోర్సులకు అభ్యర్థులు ఈ యూనివర్శిటి యొక్క బి. టెక్. లేదా దానిసమానమైన డిగ్రీపరీక్షలో పాసయి ఉండాలి

B. i) జియో ఇంజనీరింగ్‌లో ఎమ్. ఎస్.సిలో ప్రవేశానికి అభ్యర్థులు రిసోర్స్ డెవలప్‌మెంట్ టెక్నాలజీ, జియోలజీ, జియో ఫిజిక్స్, జాగ్రఫి, లేదా మెటీరియాలజీ మరియు వోల్కనోగ్రఫీ లలో ఎమ్.ఎస్.సి. పుట్తీర్ణులై యుండాలి. లేదా ఈ యూనివర్శిటీ బి. ఇ. (సివిల్) పరీక్షను లేదా దానికిసమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి

ii) రిసోర్స్ డెవలప్‌మెంట్ టెక్నాలజీలో ఎం. ఎస్‌సి.లో ప్రవేశానికి అభ్యర్థి ఈ యూనివర్శిటీలో ఎన్వయిరన్ మెంట్ సైన్స్‌లో బి.ఎస్‌సి. లేదా ఎమ్. పి.సి.లో బి. ఎస్ సి లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎం.పి.సి.లో. బి ఎస్ సి. పాసయిన అభ్యర్థులు రెండు సంవత్సరాల ఫీల్డు అనుభవం కలిగి ఉండాలి.

C. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో ఎమ్. ఇ. కోర్సులో ప్రవేశానికి అభిలషించు ఈయూనివర్శిటీలో బి.ఇ/బి. టెక్.డిగ్రీ లేదా దానికి సమానంగా గుర్తించబడిన పరీక్ష పాసయి ఉండాలి

D. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పి.జి. డిప్లమో లో ప్రవేశానికి అభ్యర్థులు ఈయూనివర్శిటీలో బి. ఇ/బి.టెక్. డిగ్రీ లేదా దానికి సమానంగా గుర్తించ బడిన పరీక్షపాసయి ఉండి ఏదైనా ఒక స్థానిక పరిశ్రమలో రెండు సంవత్సరాలుగా పని చేస్తూ ఉండాలి. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటు శాఖలో పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

E ఎమ్.సి.ఇ.లో ఎమ్.టెక్ కోర్సుకు అభ్యర్థులు ఈ యూనివర్శిటికి చెందిన బి. ఇ. (కెమికల్) బి. ఇ.(మెకానికల్) బి.ఇ. (మెటలర్జీ) లేదా దానికి సమానమైన పరీక్ష గాని పాసయి ఉండాలి.

F. ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్‌లో ఎమ్.ఎస్ సి. కోర్సుకు అభ్యర్థులు కెమికల్ లో బి.టెక్,లేదాసివిల్ లేదా మెకానికల్ ఇంజనీరింగ్‌లోబి. ఇ. లేదా ఫిజిక్స్ లేదా బయోలాజికల్ సైన్సులలో ఎమ్. ఎస్.సి. లేదా ఎం. బి. బి. ఎస్. లేదా బి.వి. ఎస్.సి, లేదా వీటికి సమానమైన పరీక్ష పాసయి ఉండాలి.

G. స్థానికంగా పని చేస్తున్న అభ్యర్థులకు సివిల్ ఇంజనీరింగ్‌లో ఎమ్.ఇ (పార్టు టైం) కోర్సుకు ప్రవేశాలు ఎప్పుడు సాధ్యమైతే అప్పుడు జరుగుతాయి.

H. a) ఎలక్ట్రికల్ పవర్‌సిస్టమ్స్ ఇంజనీరింగ్‌లో ఎమ్ ఇలో ప్రవేశానికిబి.ఇ/బి.టెక్ (ఎలక్ట్రికల్) పాసయిన అభ్యర్థులు మాత్రమే అర్హులు.

b) కంట్రోల్‌సిస్టంఇంజనీరింగ్‌లో ఎమ్.ఇ.(ఎలక్ట్రికల్)లో ప్రవేశానికి బి.ఇ./బి.టెక్(ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్ లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్) పాసయిన అభ్యర్థులు మాత్రమే అర్హులు.

I. ఎ. ఎమ్. ఇ. ఇ., పాసయిన అభ్యర్థులు ఎమ్. ఇ. కోర్సులో ప్రవేశానికి సంబంధిత డిపార్ట్‌మెంట్ల అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

J. కెమిస్ట్రీలో ఎమ్. ఫిల్‌లో ప్రవేశానికి అభ్యర్థులు కెమిస్ట్రీలోమొదటి లేదా రెండవ తరగతి సాధించి గ్రాడ్యుయేటు లేదా దానికి సమానమైన పరీక్షలో కనీసం 55 శాతం మార్కులలో పాసయి ఉండాలి. 55 శాతంకన్నా తక్కువ మార్కులతో పాసయి యూనివర్శిటీచే గుర్తించబడిన సంస్థలలో కనీసం మూడు సంవత్సరాలుగా పని చేస్తున్న వారు కూడా చేర్చుకోబడతారు.

III. యు. జి.సి.వారి పథకం ప్రకారం ఎం.ఇ. / ఎమ్. టెక్‌లో పరిమిత సంఖ్యలో (దాదాపు 100) ఫెలోషిప్పులు మాత్రమే ఇవ్వబడుతాయి. కాబట్టి ఈ కోర్సులలో చేర్చుకోబడిన కొందరికి ఫెలోషిప్పులు లభ్యం కావు.

IV. నిర్ణయించిన దరఖాస్తు ఫారంతోపాటు ప్రాస్పెక్టస్‌పై ఈ దిగువ సంతకం దారునికార్యాలయంనందు రు.1.50 (రూపాయి ఏభై పైసలు మాత్రమే) లను బదులుగా లేదా చలానాగ (ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న అభ్యర్థులకు) లేదా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్‌కోడ్—3170) ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజి కాంపస్, వాల్తేరుపై ప్రిన్సిపల్,

సమ్మోహశక్తి వుందేమో ?

శ్రీరంగం గోపాలరత్నం మన తెలుగువారిలో వున్న గాయనీమణుల్లో ఒక రత్నం. ఎమ్మెస్. సుబ్బలక్ష్మి, ఎమ్మెల్. వసంత కుమారిల తర్వాత ఈమెనే పేర్కొనవచ్చు. "రాధా ప్యారే"*అనే మీరా భజన్‌ను సింధు భైరవిరాగంలో పాడి శ్రోతలని తన్మయపరచి తాను కూడ తన్మయత్వానికి లోనయ్యారు కుమారి శ్రీరంగం. "మోక్షముగలదా"నుసారమతిరాగంలో పాడినప్పుడు గానీ "సరోజదళ నేత్రి" అనే శ్యామశాస్త్రి కీర్తనని శంకరాభరణ రాగంలో ఆలపించినప్పుడు గాని సభికులంతా ఆమె గానంలో లీనమైపోయారు.

"జీవాత్ముడైతే వుండు చిలుకి" అనే తత్వం,"నారాయణ నామామృత" అనే కీర్తన, తిల్లానా సభికులని మంత్ర ముగ్ధులను గావించాయి. "కుమారి శ్రీరంగం గోపాలరత్నం నిజంగా బాలా బాగా పాడింది కాని లయ, శృతి ఎందుకో కాస్తా బలహీనతతో కూడి వున్నాయి" అని ఒక విమర్శకుడు కచ్చేరి తర్వాత చెబుతూ, "మన తెలుగు వారి జెండాని ప్రపంచం ఎగర వేయాల్సిందే ఇక శ్రీరంగం గోపాలరత్నమే, ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ప్రకాశిస్తుంది" అని అన్నారు. ఈ గాన సభ ఏర్పాటు చేసింది. శ్రీ పేరి శ్రీరామ్మూర్తి వయోలిన్‌తోనూ, శ్రీ ఎస్వీ. రమణ మృదంగంతోనూ, శ్రీరంగం గోపాల రత్నానికి సహకరించారు.

—(వరంగల్ విలేఖరి)

గోపాలరత్నం గానామృతం

డిస్కో, పాప్ మ్యూజిక్‌లను కోరుతున్న యువతరానికి కర్నాటక సంగీతం రుచించదు. అయితే వృద్ధులతో సహా యువకుల్ని గూడ ఆమె గానం ఆకర్షించింది.

జూలై 24వ తేది సాయంకాలం కాకతీయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలోంది "ఏమని పొగడుదురా" అనే కీర్తన వీర వసంత రాగంలో తయ్యగా వినబడుతోంది. "దాలా బాగా వుంది గొంతు, ఎవరు పాడుతున్నారో" అనుకుంటూ హాస్టల్ లోంది మెడికోలు కొంతమంది వచ్చి కుర్చీల్లో నిశ్శబ్దంగా కూర్చున్నారు. అయితే ఆ కీర్తన పాడుతున్న మహిళ పేరు వారికి తెలీదు. వున్నట్లుండి ఒక మెడికో—ఆమె పేరేమిటని నన్నడిగాడు. 'శ్రీరంగం గోపాలరత్నం' అని చెప్పాను. "నిజమా ? రేడియోలో సంగీతాన్ని నేర్పేది ఆవిడేకదూ, నేనప్పుడే అనుకున్నాను' ఆ గొంతు ఎప్పుడోవిన్నదిలాగుందే" అని అన్నాడతను. తర్వాత శ్రీరంగం గోపాలరత్నం కచ్చేరి అయ్యేదాక వాళ్ళు కూర్చొని వెళ్ళారు. బహుశ ఆమె గానంలో అందరిని ఆకట్టుకొనే శక్తి వుందేమో ?

శ్రీరంగం గోపాలరత్నం మన తెలుగువారిలో వున్న గాయనీమణుల్లో ఒక రత్నం. ఎమ్మెస్. సుబ్బలక్ష్మి, ఎమ్మెల్. వసంత కుమారిల తర్వాత ఈమెనే పేర్కొనవచ్చు. "రాధా ప్యారే"*అనే మీరా భజన్‌ను సింధు భైరవిరాగంలో పాడి శ్రోతలని తన్మయపరచి తాను కూడ తన్మయత్వానికి లోనయ్యారు కుమారి శ్రీరంగం. "మోక్షముగలదా"నుసారమతిరాగంలో పాడినప్పుడు గానీ "సరోజదళ నేత్రి" అనే శ్యామశాస్త్రి కీర్తనని శంకరాభరణ రాగంలో ఆలపించినప్పుడు గాని సభికులంతా ఆమె గానంలో లీనమైపోయారు.

"జీవాత్ముడైతే వుండు చిలుకి" అనే తత్వం,"నారాయణ నామామృత" అనే కీర్తన, తిల్లానా సభికులని మంత్ర ముగ్ధులను గావించాయి. "కుమారి శ్రీరంగం గోపాలరత్నం నిజంగా బాలా బాగా పాడింది కాని లయ, శృతి ఎందుకో కాస్తా బలహీనతతో కూడి వున్నాయి" అని ఒక విమర్శకుడు కచ్చేరి తర్వాత చెబుతూ, "మన తెలుగు వారి జెండాని ప్రపంచం ఎగర వేయాల్సిందే ఇక శ్రీరంగం గోపాలరత్నమే, ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ప్రకాశిస్తుంది" అని అన్నారు. ఈ గాన సభ ఏర్పాటు చేసింది. శ్రీ పేరి శ్రీరామ్మూర్తి వయోలిన్‌తోనూ, శ్రీ ఎస్వీ. రమణ మృదంగంతోనూ, శ్రీరంగం గోపాల రత్నానికి సహకరించారు.

—(వరంగల్ విలేఖరి)

శ్రీకాకుళం పరిషత్ అధ్యక్షుని ఉద్బోధ

శ్రీకాకుళం,ఆగస్టు 4: రాజకీయకుమ్ములాటలకు ప్రాధాన్యం ఇవ్వకుండా తమ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి జరపవలసిన కృషిపై దృష్టి కేంద్రీకరించాలని శ్రీకాకుళం జిల్లాపరిషత్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ దగ్గ లక్ష్మణరావు, సమితి అధ్యక్షులకు, సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడఏర్పాటుచేసిన పత్రికా విలేఖరుల ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ, కొన్ని సమితులలో మంజూరయిన నిధులు సరిగా వినియోగం కాకుండామురిగిపోతున్నాయని, ఇకపై అవి జరగకుండా తాను చర్యలు తీసుకుంటానని చెప్పారు నిధులను సకాలంలో సద్వినియోగపరచి, తిరిగి ఆదనపు నిధులు మీరుండు చేసే స్థితిలో వుండాలని ఆయన ప్రజాప్రతినిధులను అధికారులను కోరారు. ప్రభుత్వ నిధులు కేటాయించేవిషయంలో కొన్ని సమితుల మధ్య వివక్ష చూపిన సంఘటనలుగతంలోజరిగాయి, ఇకపై ఆవిధంగా జరగదని ఆయన అన్నారు. అన్ని సమితులకు నిబంధనలను మేరకునిధులను సమానంగా సంపిని చేయడమువుతుందనినాయన చెప్పారు

వచ్చే వేసవిలోగా జిల్లాలోని గ్రామ ప్రాంతాలలో మంచినీటి కొరత నివారణకు అవసర చర్యలు తీసుకుంటామని, రహదారులను మెరుగుపరచేపని చేస్తామని ఆయన అన్నారు.

జిల్లాలోని జిల్లాపరిషత్ పాఠశాలకుసరైన శక్తి సామర్థ్యం లేదని, హైస్కూళ్లకోసం నూతన భవనాల నిర్మాణానికి అవసర నిధులకోసం ప్రయత్నించగలమని ఆయన చెప్పారు

తానెప్పుడూ ముక్కూ రాజకీయాలకు దూరంగా వుంటానని, ముక్కూ రాజకీయాలు రాజకీయ పక్షాలకు మేలు చరుస్తాయని ఆయన అన్నారు

శాసన సభ్యుడు శ్రీ తమ్మినేని సీతారాం కూడా పాల్గొన్నారు. శ్రీ రత్నాల నరసింహమూర్తి స్వాగతం పలికారు. (క)

———:o:———

రుద్రపాకలో ఉదరకోశవ్యాధి

బందరు, ఆగస్టు 4 : కృష్ణా జిల్లాలోని రుద్రపాకలో ఉదరకోశ వ్యాధి ఉత్పన్నమై ఒక బాలుడు, ఒక బాలిక మృతి చెందారు. సుమారు14మందివరకుస్థితిలంబోళగానున్నట్లు ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

బొబ్బర్లంకలో ఉన్నత పాఠశాల

రేపల్లె, ఆగస్టు 4: 28 వ తేదీన రేపల్లె సమితిలోని బొబ్బర్లంక అప్పర్ ప్రైమరీ పాఠశాలను జిల్లా పరిషత్ హైస్కూలుగా మార్చి డి చేస్తూ జిల్లా కలెక్టరు శ్రీ ఎ. నరసింహారావు ప్రారంభోత్సవము చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ లక్ష్మారెడ్డి జండాను ప్రతిష్ఠించారు. ముస్లిమ్ వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ ఎం. శరభయ్య ప్రారంభోత్సవం చేశారు. బహిరంగసభకు సమితి అధ్యక్షులు శ్రీ మందే పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పర్చూరి రాజయ్య పాల్గొని రేపల్లె సమితిలో జరిగిన పెక్కు అభివృద్ధి కార్యక్రమములను కొనియాడారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తెలంగాణా జిల్లాలోకల హైస్కూళ్లను మించి గుంటూరు జిల్లాలో కలవని విద్యాసౌలు, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. సభలో కూచిపూడి కాలేజి సభ్యులు శ్రీ మోపిదేవి నాగభూషణం, రేపల్లె మున్సిపల్ చైర్మన్ డాక్టరు పెద్దేపి నీరారావు, మాజీ సమితి అధ్యక్షులు శ్రీ పెద్దేపి రాజగోపాలరావు మొదలగు వారు ప్రసంగించారు.

హైస్కూలు ఏర్పాటుకు గ్రామస్థులు యేబది వేలు విరాళమిచ్చారు. పర్చూచ్ సభ్య మాధుమాటగారావు పండిత సమర్పణ చేశారు. (క)

——:o:——

ఉత్తమ మహిళా కానిస్టేబుల్

గుంటూరు, ఆగస్టు 4 : ఇక్కడ జాలా పేట పోలీసుస్టేషనులో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి. వి. సరోజినీదేవి జిల్లాలో కెల్లా ఉత్తమ మహిళా కానిస్టేబుల్‌గా గుంటూరు ఇన్నర్ సిటీ క్లబ్ ఎంపిక చేసినట్లు సి. ఐ. శ్రీ పి. ఆర్. కె. రెడ్డి తెలిపారు. సబ్బు పద్రడంయు సరోజినీదేవి స్టైపు పరీక్షలో కూడా ఉత్తీర్ణురాలయింది.



మన రోడ్డు రవాణా సంస్థ ఇక్కడ నుంచి దూర ప్రదేశాలకు ప్రయాణించే వారి సౌకర్యార్థం సదుపాయం వద్ద టిక్కెట్లు అమ్మే ఏర్పాటు చేసింది. కొంత కాలం క్రిందట కొన్ని సేటులవారికి ఇది చాలా వదిలిగా వుంది. బస్సు స్టేషనుకు వెళ్ళి తొక్కిడి పడవలసిన అవసరం తప్పింది.

గగన్‌మహల్ కాలనీలో నివసించే ఒక మిత్రుడు ఈ మధ్య మద్రాసు వెళ్ళేందుకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని రెండు రోజులు ముందుగానే టిక్కెట్లు కొనుక్కున్నాడు. తీరా ప్రయాణం రోజున ఆ ప్రయాణం అవసరమే అనిపించింది. టిక్కెట్టు వాపస్ చేసి సైకం తెచ్చుకుందామని వెళ్ళాడు. గౌలిగూడాలోని బస్సు స్టేషనుకు వెళ్ళి వాపస్ ఫారం తీస్తే, దాని పీఠ భాగంలో వాపస్తామని చెప్పాడు. అది తీసుకు వెళ్ళి బస్సు స్టేషనులోనే డబ్బు తీసుకోవాలి— అని అక్కడి గుమాస్తా చెప్పాడు. ఇదేదో తెల్లబోయి అదేనంటే ఇక్కడ కొన్న టిక్కెట్టుకు ఇక్కడే సొమ్ము వాపస్ చేయరాదా అని అడిగాడు. లేజంటే ఇదే ప్రాసీజరు అని ఆ గుమాస్తా అనడంతో— ఇక చేసేది ఏమీ లేక అతను చెప్పిన ప్రకారమే చేశాడు.

అంటే— దగ్గరలో వుంది కదా బస్సు స్టేషనులో ఆదా అవుతుందని ఇక్కడ టిక్కెటు కొనుక్కున్న వారికి, దానిని వాపస్‌చేసి డబ్బు తెచ్చుకోవటానికి రెండుసార్లు బస్సుస్టేషనుకు వెళ్ళి వచ్చేందుకు రెండు రూపాయలు వదిలి పోయినాయన్న మాట! ఇంకేమీ టిక్కెట్టుపై ఇక్కడే వాపస్ తీసుకుని డబ్బు ఇచ్చే ఏర్పాటు చేస్తే ఏమి పోయింది? మరీ అంత సౌకర్యం కలిగించడం సంగతి కాదనుకున్నారేమో!

* * *

జంటనగరాల బ్రాహ్మణ మహాసభ జోరుగానే జరిగింది. గవర్నరుకు మహజరు కూడా సమర్పించారు. దాదాపు 12 గంటల కాలం జరిగిన కార్యక్రమాలు చూసిన వారికి కాలానికి ఎదురీదాలనే కాంక్ష ఏ కొందరిదో కనిపించిపోతోంది. కాని ఆ కాంక్ష తీరేదా? సమాజములో బ్రాహ్మణులకు తగిన స్థానం, గౌరవం మన్నన లభించటంలేదని చెప్పుకోవడం వారు 'మూలా' ఏమిటో అవగాహన చేసుకోవటం లక్ష్యమవుతుంది. అందులో బట్టలు అందకపోతే కాళ్ళు పట్టుకుని మరుగడ పాడించే రోజులు వెళ్ళి పోయాయని ఇంకా గ్రహించక పోవటం శోచనీయం. పొట్ట పొడిస్తే అక్షరం ముక్క లేని వాళ్ళు ఏదో ఏదైనా చేసి ఏదేదో అయి పోయినారని దుగ్ధ పడే బడాబాబులు పెట్టు నిండా అక్షరం ముక్కలు వున్నవారుగానే వారు వాటి నిండుగనూ, తమ ప్రజ్ఞనూ అధిక్యాన్ని సజావుగా వాటి చూపాలి. అందుకు అవకాశాలులేవను కోవటం అవివేకం. మనుషులు మార్కం దొరకక పోయి.

అధ్యయన పై ఆక్రోశం సెలవుకోవటం అని, స్వయం కృషి, స్వావలంబనం పై దృష్టి కేంద్రీకరించటం, సంపన్నులు తమంత అదృష్టవంతులు కాని పాటి వారికి వ్యయం లాభం కొంత మానుకుని విధాయకంగా తోడ్పడటం సామాన్య సంపాదనను పీల్చి పిప్పి చేస్తున్న పరకాలు దురాదాలన్ని ధూరం చేయటం అందరికంటే మనం పుట్టుకతోనే అధికులం అనే భావనను విడనాడటం మాత్రమే ఇప్పుడు బ్రాహ్మణుల సుప్రతిష్ఠాభివృద్ధికి తోడ్పడగలవు.

ఈ మహాసభలో ఈ అవగాహన ఎంతో కొంత కనిపించటం శుభసూచకం. ఆత్మస్తుతి, పరనిందా కూడా చోటేస్తే, ఆత్మనిందా పరస్తుతి కూడా వినక తప్పదు. బ్రాహ్మణులు ఆత్మగౌరవంతో ఆత్మస్థైర్యంతో స్వకర్తవ్యోన్నతికి శ్రేయస్సుకు పాటుపడాలి.

* * *

ఎన్. జి. ఒ. సమ్మె ప్రారంభమై పదిహేను రోజులు నిండినరోజు— ఒకప్పుడు తుని ఇంటిలో సంఘటన, మధ్యాహ్నం మూడు గంటలు దాటింది. లోకాభిరామాయణం మాట్లాడుకొంటున్నాము. పార్టిమ్మాలు పిల్లల్ని చంకన మోసుకుని ఒక మాటుకేసి ఇంట్లో అడుగు పెట్టింది. అట్లా రావటం అచ్చర్యం కలిగించేదేనా. మా వాడు ఏమిమ్మా అంతా కులాసా, ఆయన కూడా వచ్చారా అని అడిగాడు. అంతా కులాసేలే నంటూ, పిల్లల్ని తండ్రి చేతికిచ్చి పెట్టె లోపలికి తీసుకు వెళ్ళింది. కొంచెం సేపటికి తల్లి తమ్ముడు కూడా వచ్చి చేరుకి వచ్చారు. మా వాడు మళ్ళీ ఏమిటమ్మా సంగతులు, ఎక్కడ కూడా కన్న పోయాడా, పనేమో అయినట్టు? అన్నాడు. అలే నాన్నా మనకు కష్టం వచ్చిన వాళ్ళ అమ్మమ్మ మేనమామ ఇంటికి రేపుకు వెళ్ళాలి. జీతం డబ్బులు అచ్చి మూడు లేదూ! అయిన అక్కడ తిండి లేదు పోయి ఉండుంటే ఎస్తారుట అంది ఆ అమ్మాయి. పోనీలే ఈ విధంగానయినా ఏది రోజులు వుండిపోతాయిలాగాని, మామూలు రోజుల్లో అయిన అయిపోతాడు. మన్ను పంచమా పంచకు. ఇది పనికిరాదు అని వుంటే అన్నాడు. అయిన నాన్నా మాటే మాటే నువ్వుతూ. అలి పంక వాలు అన్నబంధువులు కదా అంటూనే అత్తమామలు బ్రాహ్మణ పట్టు పుంటారు. అన్నాయి మీరు కూడా నవ్వుతూనే. అయితే సంఘం నాయకులు ఏర్పాటుకి మీ ఛత్వం ఏమీ ఏర్పాటు చేయలేరు గాబోలు అంది నాన్నాదిద. అయినంటే మీరూ లేదనుకుంటే ఎవరి అదృష్ట వాళ్ళు సదాలిసేంచేరు అంది ఆ అమ్మాయి.

— యం. యస్. శర్మ

చేమూరు సెంట్రల్ బ్యాంకు జాతీయకరణ వార్షోత్సవం

తెనాలి, ఆగస్టు 4 : ఇక్కడకు సమీపాన గల చేమూరు సెంట్రల్ బ్యాంకు బ్యాంకులు జాతీయకరణ వార్షోత్సవం నరసాపురం, బొద్దులూరుపాడు,అచ్చిపనూడపల్లి, కానికపాడు చేమూరు బలిజేపల్లి గుంపాడు. బూతుపల్లిసెంటరైజ్ గ్రామాలలో అమలు చేశారు.

సామాన్య ప్రజానికానికి ఆ ప్రాంత ప్రజలు బ్యాంకు కార్యాలయాల్లో పాల్గొన్నారు. బ్యాంకు మేనేజరు శ్రీ పి.వి.ఆర్. అప్పారావు ప్రసంగిస్తూ 20 సూత్రాల కార్యక్రమం క్రింద రైతులకు సవర్ స్ప్రేయర్లు, చిన్న వ్యాపారస్తులకు, బడ్డీ షాపులకు దుస్తుల తయారీదారికీ కుట్టు మిషన్లు, రిక్షా కార్మికులకు రిక్షాలు తక్కువ వడ్డీపై ఇప్పులుకుబ్యాంకు ఆంగీకరించినట్లు చెప్పారు.

రైతులకు బంగారంపై 50 వేలవరకు మంజూరు చేసినట్లు వారు చెప్పారు. ఇటీవ్ సీజనుకు రైతాంగానికి 5 లక్షలు రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు. చిన్నతరహా పరిశ్రమలకు రుణ సౌకర్యాన్ని అందించాలని సంకల్పించినట్లు శ్రీ పి.వి.ఆర్. రెడ్డి తెలిపారు.

Bharat Petroleum

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్

కిరోసిన్/లైట్ డీజిల్ ఆయిల్ డీలర్‌షిప్ కొరకు నోటీసు

1. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఈ క్రింది పేర్కొనబడిన కిరోసిన్/లైట్ డీజిల్ అంశాలకు ఒక డీలరును నియమించుటకు (నియామకపు లైన్ ఇంజనీరింగ్ పట్టభద్రులు మరి) నియమించాలని ప్రతిపాదిస్తున్నది.

ప్రదేశము	పట్టణం / పరియా	రెవిన్యూజిల్లా	రాష్ట్రం
విజయవాడ	విజయవాడ	కృష్ణా	ఆం. ప్ర.

2. అర్హత :

తాదిగువ షరతులను పెట్టబడ్డ దరఖాస్తుదారులందరి ఎంపికచేయబడును.

ఎ) జాతీయత : భారతీయుడు.

బి) వయస్సు : దరఖాస్తు చేసే తేదీ నాటికి 21 సంవత్సరాలకు తగ్గకుండా 35 సంవత్సరాలకు మించకుండా ఉండవలెను.

సి) విద్యాయోగ్యతలు : కనీస విద్యార్హత : ఎట్టభద్రులై యుండవలెను. లేదా ఏ పట్టకు సంబంధించినా సమాన అర్హత వుండాలి. ఏ యూనివర్శిటీ / ఇన్‌స్టిట్యూట్ నందైనా గ్రాడ్యుయేషన్‌లేదా పోస్టు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 50 శాతం మార్కులు పొందివుండవలెను.

డి) నివాసం: కృష్ణా రెవిన్యూ జిల్లాలో కనీసం గత మూడు సంవత్సరాల నుండి నివసిస్తూ వుండవలెను. అయితే డీలర్‌షిప్ వున్న పట్టణం/ప్రాంతంలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. తమ స్వంత జిల్లాలో కాకుండా యితర చోట్లలో విద్య నభ్యసించిన వారి విషయంలో వారితల్లిదండ్రులు (లేదా చట్టరీత్యా సంరక్షకులు) వదరు జిల్లాలో గడచిన మూడు యేండ్లలో నివాసితులు ఎరిగినవారు రుజువుకావెదరు.

ఇ) దరఖాస్తు దారుగాని లేక అతని / ఆమె యొక్క ఈదిగువ ఒకటుపులు దేశంలోని ఏ ప్రాంతంలోను ఏ ఆయిల్ కంపెనీ యొక్క ఏ పెట్రోలియం ఉత్పత్తుల డీలర్ / డిస్ట్రిబ్యూటర్ ఏజంటు అయివుండరాదు.

1) భార్య / భర్త
2) తండ్రి / తల్లి
3) సోదరుడు / సోదరి
4) కుమారుడు / కుమార్తె
5) అల్లుడు / కోడలు
6) అత్త / మామలు

ఎఫ్) ఆదాయము : దరఖాస్తుదారునియొక్క అతని/ఆమె తల్లి తండ్రుల యొక్కభార్య లేక భర్తయొక్క వారిపై ఆధారపడిపిల్లలయొక్కవారసి ఆదాయం మొత్తం అంతా కలిపితే యేడాదికి రూ. 24,000లు మించరాదు. ఆదాయం అన్న దానిలో అన్ని ఆధారాలనుంచి వచ్చే ఆదాయం అంటే జీతం,అస్తి,వడ్డీ డివిడెండ్, వ్యాపారం, వృత్తి, హోదా, వ్యవసాయం తదితర ఆధారముల నుంచి వచ్చే ఆదాయము చేరు ను.

జి) డీలర్‌షిప్ వ్యాపారం అతని /ఆమె యొక్క ముఖ్యఆదాయపు వనరుగా పర్కింగ్ డీలర్‌గా డీలర్‌షిప్‌ను నడుపుకోవటకు సంసిద్ధులై వుండవలెను.

హెచ్) తగు వ్యాపార సామర్థ్యం, పూనిక, అమ్మకపు నేర్పరితనం మరియు యాజమాన్యపు నైపుణ్యం కలిగివుండవలెను.

ఐ) నిరుద్యోగ పట్టభద్రుల విషయంలోదరకాస్తు తేదీకి మందు కనీసం ఒక సంవత్సరం వారు నిరుద్యోగులై యుండవలెను. రెగులర్/శాశ్వతంకాకుండా కొనసాగే ఉద్యోగాలలో వున్నవారిని కూడా అర్హులుగా పరిగణించెదరు. స్వయం ఉపాధిగలవారు కూడా దరకాస్తు చేయవచ్చును.

3. భాగస్వామ్యము: ఒకవేళ భాగస్వామ్యము అయితే భాగస్తులు అందరూ (పైన (2)వ పేరాక్రింద తెలుపబడిన దాని ప్రకారం) అర్హత విషయంలో ఒక్కొక్కరూ అన్ని షరతులను నెరవేర్చువారై ఉండాలి. భాగస్తులందరూ కలసి ఇంటర్వ్యూకు హాజరుకావలసి ఉంటు

భారత ప్రభుత్వము – టెలికమ్యూనికేషన్స్ శాఖ

TELECOMMUNICATIONS ANDHRA PRADESH
బహుజన హితాయ బహుజన సుఖాయ

హైదరాబాద్ టెలికం ఏరియాకు 1983వ సంవత్సరంలో (1 HY) టెలిగ్రాఫిస్టులు కావలెను

డివిజన్ పేరు	ఖాళీలు OC	SC	ST	Ex-SM	PH	RTP	మొత్తం	కనీస విద్యార్హత	వయస్సు
హైదరాబాద్ టెలిగ్రాఫ్ ట్రాఫిక్ డివిజన్.	5	2	2	1	లేదు	23	33	58.6	చీఫ్ సూపరింటెండెంట్, పి. టి. వో. అబిడ్స్, హైదరాబాద్ 500001

OC: ఇతర వర్గాలు. SC: షెడ్యూల్డ్ కులము. ST: షెడ్యూల్డ్ తెగ. Ex-SM: మాజీ సైనికులు. PH: అంగ వైకల్యం గలవారు. RTP: పూల్ ఆఫ్ ట్రెయిన్డ్ రిజర్వ్‌డ్.

ఖాళీలు మార్పునకు లోబడి యుండును.

జీతం స్కేలు:—రూ. 260—8—300—ఇబి—8—340—10—360 12—420—ఇబి—12—480 మరియు అనుమతించు మామూలు అలవెన్సులు.

వయస్సు:—తేది 1—7—1983 నాటికి 18 మరియు 24 యేండ్ల మధ్య ఉండాలి. (18 ఏండ్లు నిండియుండి, 24వ ఏడు నిండుకుండరాదు) (1) ఎస్‌సి/ఎస్‌టి వారికి 5 ఏండ్లు. (2) మాజీ సైనికులు వగైరా వంటి కొన్ని ఇతర వర్గాముల వారికి అమలులోనున్న నిబంధనల ప్రకారం సెట్టు వయో పరిమితి సడలించబడును. టెలిగ్రాఫిస్టుల కేడర్ పరకు తక్కువ గల డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులు 3 ఏండ్ల విరమణకు లోనై వున్న వక్కంలో సెట్టు వయో పరిమితి 35 ఏండ్ల వరకు సడలించ బడును.

కనీస విద్యార్హతలు:

మెట్రిక్యులేషన్ లేదా బోర్డ్/యూనివర్శిటీచే గుర్తింపబడిన తత్సమాన మైన పరీక్ష యందు వుత్తీర్ణత.

దరఖాస్తు చేయవలసిన విధానము;

సుందరంగా వున్న పూల్‌స్కేప్ సాదా కాగితం పైన ఈ క్రింది వివరాలను తెలుపుగా, అభ్యర్థి యొక్క స్వహస్తాక్షరి లేదా సంతకం చేయబడిన దరఖాస్తు భర్తీ చేయవలెను. ఆఫీసు ఉపయోగం నిమిత్తము దరఖాస్తు పైన (పోస్టుగ్రాఫ్ కొరకు) మరియు దిగువ భాగంలో తగినంత స్థలం వదలి పెట్టవలెను.

(1) దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు (పెద్ద అక్షరములలో) (2) దరఖాస్తు చేసిన డివిజన్ (పెద్ద అక్షరములలో) (3) అభ్యర్థి పూర్తి పేరు (పెద్ద అక్షరాలలో) (4) తండ్రి/భర్త పేరు (5) ప్రస్తుత చిరునామా (6) శాశ్వత చిరునామా (7) పుట్టిన తేది (8) పుట్టిన స్థలము (9) 1—7—1983 తేదినాటికి వయస్సు (10) మీరు ఎస్‌సి/ఎస్‌టి లకు చెందినవారా? కులం తెలుపవలెను. (11) మాజీ సైనికులా? అయితే (i) ఎన్‌రోల్‌మెంటు తేది (ii) డిస్చార్జి అయిన తేది తెలుపవలెను.) (12) మీరు వికలాంగులా? అయితే వివరాలు మరియు డాక్టర్ సర్టిఫికేటుతోపాటు నిదర్శనం పంపండి. (13) విద్యార్హతలు: (i) పాసైన పరీక్ష పేరు (ii) యూనివర్శిటీ/బోర్డ్ పేరు (iii) పాసైన సంవత్సరం (iv) తీసుకొన్న సబ్జక్టులు (v) ఒక్కొక్క సబ్జక్టుందు పొందిన మార్కులు (vi) మొత్తం మార్కుల శాతం. (14) మీ పేరు నమోదు కాబడిన ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు మరియు తర్వాతి రెన్యూవల్ తేదీతో సహా (15) మీరు ఏదైనా వయస్సు మినహాయింపు క్రింద దరఖాస్తు చేస్తున్నారా? అయితే ఏ వర్గం క్రింద? (16) మీరు ఎప్పుడైనా ప్రభుత్వోద్యోగం నుండి తొలగించ బడినారా/డిస్మిస్ చేయబడినారా? అయితే కారణాలు తెలుపండి. (17) మీరు సివిల్ సర్వీసులో వున్నారా? అయితే పెనాల్టి మరియు ఆఫీసు పేరు తెలుపండి. (i) నిర్బంధిక సర్వీసు ప్రారంభమయిన తేది.

DECLARATION:

I, ... hereby declare that the statements made in this application are true to the best of my knowledge and belief. If any information furnished herein is found to be false or incorrect my selection, if made will be null and void without prejudice to such further action as the P & T Department may decide to take against me for furnishing false or incorrect information.

Place:
Date: Signature of applicant.

నియామకం:

పై పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా నియామకం జరగును. పెద్దు విద్యార్హతలు గలవారికి బోనస్ మార్కులు ఇవ్వబడును. ఇంగ్లీష్ టైపింగ్ యందు పరిజ్ఞానం గల్గియుండి 40 w pm స్పీడ్ గల్గి ఈ పేరుకు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్‌చే సర్టిఫికేట్ దాఖలు చేయు వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిక్టేషన్—కం—ట్రాన్స్‌క్రైబింగు టెస్ట్‌లో అభ్యర్థుల ఉత్తీర్ణత పొందవలసియుండును.

గమనిక: ఆర్ టి పి క్రింద ఎన్నికైన అభ్యర్థులు ప్రస్తుతం గల ఖాళీలలోగాని లేదా భవిష్యత్తులో సీట్లు ఖాళీలుగాని తెగ్గురిగ సబ్బందిగా క్రమబద్ధం చేయబడుటకు అర్హత గలిగియుందురు. అంతవరకు వీరు షిఫ్ట్—డ్యూటీ స్టాఫ్‌గా గంటల రేట్ల ప్రకారం విద్యేతరం పనిచేయవలసియుందురు. ఇది పాటించని యెడల దినక్రిత బాలితా నుండి తొలగించడమే కాకుండా బదిలీపై కూడా విధింపబడును.

శిక్షణ:

శిక్షణ 9 నెలలు. ఈ కాలములో నెలకు రూ. 130/- స్టైపెండు చెల్లించబడును. 1983 అక్టోబర్/నవంబర్‌లో మొదటి బ్యాచు శిక్షణకు పంపబడుదురు.

సూచన;

దరఖాస్తుదారు అతను/ఆమె దరఖాస్తుచేయు డివిజన్‌నందు చేరు ప్రాంతం పరిధిలో ఏదో ఒక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజియందు అతని/ఆమె పేరు రిజిస్టరు కాబడి వుండవలెను. (2) వయస్సు, అర్హతలు ఎస్‌సి/ఎస్‌టి, మాజీ సైనికులు వగైరా క్లెయిముల నిదర్శనమునకై సర్టిఫికేట్లు/సెర్టిఫికేట్లు/ఆఫీసు మెమొరాండా కాపీలను మాత్రమే గజిటెడ్ అధికారిచే అటెస్టు చేయించి దరఖాస్తుతోపాటు పంపవలెను. (3) అసంపూర్తి దరఖాస్తులు లేదా నిర్దేశించిన సర్టిఫికేట్లు/ఫారాలతో లేని దరఖాస్తులు తిరస్కరించబడును. (4) దరఖాస్తు మొక్కుకడివైపున దరఖాస్తుదారుని ఇటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫు ఒకటి అంటించవలయును. మరొక ఫోటో కాపీని దరఖాస్తుతో పంపవలెను. ఈ ఫోటోను ఒక గజిటెడ్ అధికారిచే వారి అధికార ముద్రతో సహా అటెస్టు చేయబడి వుండవలెను.

సర్వీసు నిబంధనలు:

ఎన్నికైన అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వంలో కనీసం ఆరు (6) నెలల్లోపు పనిచేయగలమని హామీగా బాండు ఇవ్వవలెను. ఎన్నికైన అభ్యర్థులు సాధారణముగా నియామకపు యూనిట్ ప్రాంతీయ పరిధిలోనే నియమింపబడుదురు. అయితే భారత దేశములో ఎక్కడికైనను బదిలీ చేయబడుదురు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ పరిధి:

డివిజన్ పేరు	ట్రాఫిక్ డివిజన్ పరిధిలోకి వచ్చు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్
హైదరాబాదు టెలిగ్రాఫ్ ట్రాఫిక్ డివిజన్.	హైదరాబాద్/రంగారెడ్డి/సికింద్రాబాద్.

దరఖాస్తులో స్వంత చిరునామా గల్గి 22.5×10 సెం. మీ. సైజు గల స్టాంపులు అంటించని 2 కవర్లు జతపర్చి, చీఫ్ సూపరింటెండెంట్, టెలిగ్రాఫ్ ట్రాఫిక్, హైదరాబాద్ డివిజన్, సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీస్, అబిడ్స్, హైదరాబాదు-500001 వారి కార్యాలయమునకు పంపవలెను. దరఖాస్తులు పంపు కవరుపై "Application for Recruitment To the Cadre of Telegraphists in Hyderabad Telegraph Traffic Division" అని స్పష్టంగా వ్రాయవలెను.

భర్తీచేసిన దరఖాస్తులు అందుకోబడు చివరి తేది 26.8.1983.

కావలెను

శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి పి.గ్రీకళాశాల, బాపట్లపేట-522601.
1. ప్రిన్సిపల్.
2. ఎకనామిక్స్ లెక్చరర్ (ఒ. సి) లీవ్ వేకెన్సీ: ఒక సంవత్సరం వరకు. ఎం.ఏ ఎకనామిక్స్‌లో 55శాతం మార్కులతో ఉత్తీర్ణత కాకుండా వుండాలి. 15 రోజుల లోపల—ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ గారికి, గుంటూరు డి.యి.వో గారికి కాపీలు పంపిస్తూ దరఖాస్తు చేయాలి.
తి. కృష్ణారెడ్డి, కరస్పాండెంట్. 2-8-83.

అమ్మడము

విజయవాడ — 1 కెనాల్ రోడ్డుకు దక్షిణంగా బ్రాహ్మణవీధిలో 160 చ. గ. విస్తీర్ణంగల ఇండివైడెడ్ రెండు అంతస్తుల నివాసగృహము అమ్మడమునకు కలదు. సంప్రదించవలసిన వారు: బాక్స్ నెం. 60 C/o ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

సాహిత్య మాసపత్రిక భారతి చదవండి



నిర్యాణము

తేది. 26—7—1983 సం.రం. మంగళవారం తణుకులో ప్రముఖ వర్తకులు ధార్మికులు

నూలి వెంకటరత్నంగారు

స్వర్గస్థులైనారు. వారికి ఆత్మశాంతిని ప్రసాదించవలసినదిగా భగవంతుని ప్రార్థించుచున్నాము.

తేది. 4—8—83 న దశాహం, తేది 5—8—83 నవదినకరణము వారి స్వగృహం తణుకులో జరుగును.

జననం 29-10-1911 మరణం 26-7-1983

ఇట్లు, వారి కుటుంబసభ్యులు

కుమారులు	కోడళ్లు
1. నూలి శ్రీరాములు	అన్నపూర్ణ
2. నూలి సత్యనారాయణమూర్తి	సావిత్రి
3. నూలి భైరవమూర్తి	అనురాధలక్ష్మి

అల్లుళ్లు	కుమార్తెలు
1. లక్ష్మింపెట్ట వెంకటరమణారావు	1. సీతామహాలక్ష్మి
2. జూపూడి శ్రీరామ్మూర్తి	2. అనంతలక్ష్మి
3. బలభద్ర పాండురంగవెంకట్రాజు	3. మల్లికాక్షి
4. అత్యం వాసుదేవరావు	4. నాగలక్ష్మి

మరియు మనుమలు మనుమరాండ్రు.

దక్షిణ మధ్య రైల్వే

నోటీసు నెం. 5/1983-84

(1) ఆన్ కనెక్టెడ్ గూడ్స్ & పార్శిల్ ఆఫీసు, సికింద్రాబాదువద్ద వున్న క్లెయిం చేయని, ఎవరికీ చెందనివి మరియు పోయిన వస్తువుల సామగ్రి బొంత రాష్ట్రపతి భవనపు 24-8-1983 మరియు 25-8-1983 తేదీలలో ఉ. 10-30 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. అవసరమైన నిక్వంలో ఈ వేలం మరొక రోజు పొడిగింపబడును. ఈ వస్తువులు యొక్క జాబితా ఆన్ కనెక్టెడ్ గూడ్స్ & పార్శిల్ ఆఫీసు, సికింద్రాబాదు వద్ద నోటీసు బోర్డు నందు (పదర్శించబడినది. వివరాలు కమర్షియల్ ఇన్‌స్పెక్టర్/లు జి పి వో/సికింద్రాబాదునుండి పొందవచ్చును.

(2) వాణిజ్య మరియు పారిశ్రామిక మరియు వర్తక సర్కారులకు చెందిన ఈ క్రింది అయిటములు అనగా మిషినరీ విడి భాగాలు మోటారు భాగాలు, ఎలెక్ట్రికల్ సామగ్రి, ఇనుప సామగ్రి, ఎరువులు (లైసెన్స్‌దారులకు మాత్రం) వస్త్రాలు మరియు యితర జనరల్ మరియు (పజలకు ఆసక్తిగల ఫ్యాన్సీ వస్తువులు మరియు పోయిన వస్తువులు వున్నవి.

(3) భారీ పరిమాణంలో గల సామగ్రి విషయంలో వేలం పాటని సీలు వేసిన కవరులో (సీలులో లేనపుడు) కూడా అంగీకరించబడును.

(4) వేలం పాటలు (Auction Bids) గల కవర్లు చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్ సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదు—500371 నం కు చిరునామా వ్రాసి, తేది 22-8-1983 నాడు మ. 12 గంటలకు చేరునట్లు పంపవలెను. కవరుమీద "Auction Bids" అని స్పష్టంగా వ్రాయవలెను.

(5) ఈ వేలం లాటు వారీగా "ఉన్నది వున్నట్లే ఉన్న నోటులో" అను పద్ధతిలో నిర్వహించబడును. సైజు, నాణ్యత, బరువు, వివరణ మరియు ఆ విధమైన నటువంటి విషయాలపై గ్యారంటీ యివ్వబడదు.

(6) అమ్మకం సామగ్రి మీద తెలిపిన అన్ని పరిమాణాలు అవి బరువైనవగా, కొలతైనవగా, లేదా సంఖ్య యైనవగా సుమారుగా మాత్రమే యివ్వబడింది. అయితే ఒక లాటు క్రింద చేర్చిన మొత్తం పరిమాణమును పాట మొత్తం చెల్లించి తీసుకొని పోవలెను.

(7) వేములను ఉద్దేశించిన వస్తువుల సరియైన వివరణకు, నాణ్యతకు, లేదా పరిమాణమునకు కూడా ఎటువంటి బాధ్యత వహించబడదు. మరియు ఏ కారణము చూపకనే వేలమునుండి ఏదైనా సామగ్రిని ఉపసంహరించుటకు మరియు వేలము వేసిన అయిటమునకు తీసికొనిపోకుండా అవుటకు అధికారం రిజర్వు చేసికొనివున్నది. ఏ కారణము తెలియజేయకనే ఏదైనా లేదా అన్ని లాటులను అమ్మకం నుండి ఉపసంహరించుటకు రైల్వే అధికారము రిజర్వు చేసికొనియున్నది.

(8) పాటను అంగీకరించు అధికారం వేలం నిర్వహించు ఆఫీసర్ ఇన్‌చార్జిది. వారి నిర్ణయం అంతిమమైనది. దీనికి పాటదారులు చట్టబద్ధంగా కట్టుబడి వుండవలెను.

(9) ఇతరులు అంగీకరించిన సమయంలోపల వస్తువులకు కొనుగోలుదారుడు బాధ్యత వహించవలెను. రైల్వే ఆవరణలోనుండి చివరిగా తీసికొని పోవువరకు రైల్వేవారిచే ఏ విధమైన భద్రత గాని లేదా నిల్వ యేడంగాని ఎట్టి పరిస్థితులలోను చేయబడదు.

(10) కొనుగోలుదారుడు తాను కొనుగోలు చేసిన లాటులోని అన్ని అయిటములు స్థలములోనుండి తీసికొనిపోవలెను. ఏదీ వదలివేయకుండా తీసివేసి స్థలములను శుభ్రపరచవలెను.

(11) విజయం పొందిన పాటదారుడు వారి పాట మొత్తాన్ని అక్కడి అక్కడే చెల్లించి సామగ్రిని వెంటనే తొలగించవలెను.

(12) ఏ. సి. సేల్స్ టాక్స్ చట్టం మరియు నిబంధనల క్రింద పన్ను విధించబడవలసిన వస్తువులకు వేలం మొత్తంమీద వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో గల ఎస్. టి. రేట్లు ప్రకారం పన్ను విధించబడి, రాబట్టుకొనబడును,

(13) వేలం ముగిసిన వెంటనే సామగ్రిని తీసికొనిపోని సందర్భంలో రైల్వే ఆవరణలోనుండి సామగ్రిని తీసికొనిపోవుటకై అనుమతించిన ఉచిత గడువు తేది దాటిన పిదప తీసికొనిపోనందులకు నిబంధనల ప్రకారం వార్ఫేజి చార్జీలు విధింపబడును.

(14) అమ్మకానికి నిర్దేశించిన సామగ్రిని అన్ కనెక్టెడ్ గూడ్సు & పార్శిల్ ఆఫీసు సికింద్రాబాదు వద్ద తేది 20-8-1983 నాడు ఉ. 11 గం.నుండి మ. 1 గం. వరకు మరియు మ. 2 గం. నుండి సా. 5 గం. వరకు తనిఖీ చేసికోవచ్చును.

(15) రసాయనిక నిరువుల వేలము అమ్మకంలో క్రైస్తవులవారు మాత్రమే పాల్గొనుటకు అర్హులు. వీరు ఒరిజినల్ లైసెన్స్‌లు దాఖలు పర్చుటయేగాక, వేలంలో పాల్గొనక పూర్వం అన్ కనెక్టెడ్ గూడ్సు అండ్ పార్శిల్ ఆఫీసు, సికింద్రాబాదువారు చెందిన ఇన్ చార్జివారు దానిమీద బిరాక్స్ కాపీని అమ్మవలెను.

Pub. 202/83-84 చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్.

గిరిజనుల రిజర్వేషన్లు ఇతరకులాలవారు కైంకర్యం చేయకుండా గట్టి చర్యలకై విజ్ఞప్తి

విశాఖ జిల్లాపరిషత్ అధ్యక్షునిపై విశ్వాస ప్రకటన

విశాఖపట్నం, ఆగస్టు 4: విశాఖ జిల్లా పరిషత్‌లో మొత్తం 43 మంది సభ్యులలో 25 మంది పరిషత్ అధ్యక్షుడు శ్రీ దోణంశెట్టి సత్యనారాయణ నాయకత్వం పట్ల విశ్వాసాన్ని ప్రకటించారు. శ్రీ సత్యనారాయణ నాయకత్వంలో మాత్రమే జిల్లా అభివృద్ధిని సాధించ గలజని వారు తెల్పారు.

25 మంది సభ్యులు సంతకాలు చేసిన పత్రికా ప్రకటనను విశాఖ జిల్లా కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు కోటపాడు సమితి అధ్యక్షుడు శ్రీ వి సూర్యనారాయణ ఇక్కడ విలేకరుల గోష్ఠిలో విడుదల చేశారు. మరో నలుగురు సభ్యులు సమావేశానికి హాజరు కానందున సమిష్టి ప్రకటనపై సంతకాలు పెట్టలేక పోయారని అయిన చెప్పారు. వీరిలో ఇద్దరు ఎం. పి. లు, ఒక సమితి అధ్యక్షుడు, ఒక కోఆప్టెడ్ సభ్యుడు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఈరోజు

ఉదయం 9 కి పాఠశాల, సాయంకాలం 7 కి నాటికాదళ వివిధ సంగీత నృత్యం, పాడి పశువుల ఎంపిక, తెలుగు రేపటి నాటిక. డాక్యుమెంటరీ, జాతీయ సంగీత కార్యక్రమం, ఇంగ్లీషు వార్తలు.

హైదరాబాద్, ఆగస్టు 4: దొంగ సర్టిఫికెట్లతో గిరిజనులమని చెప్పుకొని దొంగ సర్టిఫికెట్లు తీసుకున్నవారిపై పూర్వాపరాలు పరిశీలించకుండా సర్టిఫికెట్లు జారీచేసిన అధికారులపై రిజర్వేషన్లు తీసుకోవాలని శ్రీ అమరసింగ్ కోరారు.

గ్రామాధికారులు తప్పనిసరి ఇచ్చిన నివేదిక మీద తహసిల్దార్ గిరిజన సర్టిఫికెట్ ఇవ్వాలని, తప్పుడు నివేదికలు గ్రామాధికారులన్నే భయపెట్టి చేయాలని ఎవరు గిరిజనులుగా వర్గీకరించబడ్డారో నిర్ధారణకుంటహసిల్దార్ గిరిజన సర్టిఫికెట్లను సంబంధించిన రికార్డులను సంవత్సరాల తరబడి దాచి రిజర్వేషన్లను జాస్యం లేకుండా రద్దుచేయాలని కోరారు.

హైదరాబాద్ రీజనల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలో గిరిజనులుగా నమోదు చేయించుకున్న 174 మందిలో అభ్యర్థులలో 53మంది గిరిజనులపేది నకిలీపత్రాలని అలాగే 51మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులలో 15మంది గిరిజనులన విషయం అనుమానమని ఆయన చెప్పారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వ శాఖలలోకి 1950, 1960లలో నియమించిన గిరిజనులలో 70శాతం కొండకాపులని గిరిజన అభ్యర్థుల్లో కేవలం రెండుశాతం వున్నప్పుడు ఒక కులంలో అంతమంది ఎలా బడుపుకోగలిగారనేది అనుమానాలకు దారి తీస్తుందని శ్రీ అమరసింగ్ అన్నారు. కొండరావు, కొండరెడ్డి, కమ్మర, వాల్మీకి గౌడ్ అనే గిరిజన తెగలకు పోలిక ఉండే పేరుగల కాపు, రెడ్డి, కమ్మర, వాల్మీకిగౌడ్ అనే కులంవారు గిరిజనులనే సర్టిఫికెట్లను అక్రమంగా సంపాదించి రిజర్వేషన్లను పొందడమే కాకుండా ఉద్యోగ సంస్థలలో పోస్టులు పదోన్నతులు పొందారని ఆయన ఆరోపించారు.

విద్యా సంస్థలలో సీట్లు, ఉద్యోగాలే కాకుండా దొంగ సర్టిఫికెట్లతో వాడి ప్రమోషన్లను కొట్టేశారని పరిశీలనగా అసలు గిరిజనులు తమ హక్కులు పొందలేక పోతున్నారని ఆయన ఆందోళన ప్రకటించారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

సికింద్రాబాద్ వద్ద గల కేంద్రీయ విద్యాలయపికెట్‌నకు గాను ఆడపిల్లల తరగతి గదులు ఎలక్ట్రికల్ లేబొరేటరీలు నిర్మాణం చేయుటకై టెండర్లు జారీ చేయుట గాను కలిగియున్న తరగతిలోని అనుమతించిన కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు చీఫ్ ఇంజనీర్, సౌత్ జోన్, బ్యాండ్ గ్రౌండ్, మద్రాసు- 600 009 వారిచే 1983 ఆగస్టు 14నాటికి కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 24 లక్షలు. దరావత్తు సొమ్ము రు. 30,000. ఇతర వివరాలకై 3—8—83 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడవలెను.

davp 683 (568) 83

ది ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్

టెండరు నోటిఫికేషన్

ఒక ఏడాది కాలంపాటు ఈ దిగువ మార్గములపై పాలను రవాణా చేయుటకై వాహనపు యజమానులుగా వున్న ప్రైవేటు రవాణా కాంట్రాక్టర్లు మంచి నీలు వేసిన సందర్భు కోరబడుచున్నవి.

వరుస నెం.	పాల రవాణా మార్గము పేరు	వాహనపు కెపాసిటీ	మొత్తం దూరము
1)	హనుమకొండ— నిడిగొండ మార్గము ...	9 టన్నులు	రాను & పోను 145 కి.మీ.
2)	హనుమకొండ— పోచమరం మార్గము ...	డిటో	రాను & పోను 120 కి.మీ.
3)	ఖమ్మం — పల్లిపి మార్గము ...	డిటో	రాను & పోను 100 కి.మీ.
4)	ములుగు — పార్కాల మార్గము ...	డిటో	రాను & పోను 160 కి.మీ.
5)	భూపాలపేట — టపుస్ సమ్మయి మార్గం...	డిటో	రాను & పోను 90 కి.మీ.
6)	ములుగు — చిట్యాల మార్గము ...	డిటో	రాను & పోను 130 కి.మీ.

షరతులు

1) టెండరు షెడ్యూళ్ళను జనరల్ మేనేజింగ్ డైరెక్టర్, ఏ. పి. డయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, హైదరాబాదు పేర్న వరంగల్‌లో నందు చెల్లింపబడుతూగా రూ. 27 లను డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లిస్తూ డిప్యూటీ డైరెక్టర్ (డిడి) వరంగల్—ఖమ్మం మిల్క్ షెడ్, వరంగల్ వారి కార్యాలయము నుండి తేది 17—8—1983 మ. 12 గం.ల వరకు పొందవచ్చును. టెండర్లు తేది 17—8—1983 నాడు మ. 3 గం. వరకు అందుకొనబడి, అదే రోజు సా. 4 గంటలకు డిప్యూటీ డైరెక్టర్(డిడి) కార్యాలయము, వరంగల్ నందు తెరవబడును.

2) ఏ కారణములు లేదా నోటీసు లేకనే టెండర్లను వాయిదా వేయుటకు లేదా రద్దుపర్చుటకు లేదా తిరస్కరించుటకు డిప్యూటీ డైరెక్టరు (డిడి) వారికి అధికారము గలదు.

3) ఇతర వివరములు డిప్యూటీ డైరెక్టర్ (డిడి) కార్యాలయము, వరంగల్ నుండి పొందవచ్చును.

(సం) డా॥ ఎం. ఏ. అజీజ్
డిప్యూటీ డైరెక్టర్ (డిడి), వరంగల్.

శ్రీలంక ప్రభుత్వంపై సిరిమావో ఆరోపణ

కొలంబో, ఆగస్టు 4: శ్రీలంకను సలక్షోభితం చేస్తున్న అశాంతికి కారకులుగా బయటివారిని ఎన్నడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నదని, మాజీ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే విన్నవించారు.

శ్రీలంక ప్రభుత్వం మూడువామపక్ష పార్టీలను నిషేధించింది. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఒక విదేశం దళితులతో కుట్ర జరిగిందని పేర్కొన్నది.

వామపక్షాలను నిషేధించడానికి తగినంత కారణం ఉన్నదో లేదో తమకు తెలియదని ప్రభుత్వం తమకు సమాచారం తెలియ జేయడంలేదని శ్రీమతి సిరిమావో అన్నారు.

శ్రీమతి సిరిమావో పార్టీ అయిన శ్రీలంక ప్రీడం పార్టీ 1970 నుంచి 1977 వరకు అధికారంలో ఉన్నది.

ప్రస్తుతం పుష్కర్యూ నడరించబడితే తమ పార్టీ సమావేశమై తన్నప్పుడాన్ని నిర్ణయించుకోవలసి వున్నదని శ్రీమతిండార నాయకే పేర్కొన్నారు. తమ పార్టీ యింకా ఒకనిర్ణయానికి రాలేదని,కాని కారణం చెప్పకుండా తమ పార్టీ ప్రభుత్వ చర్యను వ్యతిరేకించ జాలదని ఆమె అన్నారు—

ప్రధానిగా ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికిపాల్పడినందుకుఆమెకు 1980లో 7 సంవత్సరాల పాటు పౌరహక్కులు రద్దు అయ్యాయి. ఆమెకు వ్యతిరేకీ శ్రీలంకలో బాగా జనాదరణ వున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండర్ల పిలుపు ప్రకటన

నెంబరు T3/15/83-84 తేది 25-7-1983

ఈ క్రింది పనులు చేయుటకై అర్హులైన రిజిస్టర్డైన కాంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాతి గల సంస్థల నుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ & బి సర్కిల్. నిజామాబాద్ వారిచే ఈ దిగువ ప్రతి పనికి కేటాయించిన తేదీలలోపల మధ్యాహ్నం 3.00 గంటలవరకు అందుకొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3—30 గం.లకు తెరవబడును. టెండరు తెరవక పనులు పనులు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడరు.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు వ్యవధి	ధరావత్తు సొమ్ము మొత్తం: టెండరుతో పాటు చెల్లాలి లేదా డి. డి.	ధరావత్తు సొమ్ము మొత్తం: అగ్రిమెంట్ ముయాక చెల్లాలి లేదా డి.డి. లేదా బ్యాంకు గ్యారంటీ	అదనపు సెక్యూరిటీ & దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం	టెండరు షెడ్యూలు ఖరీదు మరియు ధరావత్తు సొమ్ము ఈ క్రింది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న చెల్లించాలి	పని పూర్తికి గడువు	టెండరు ఒకటికి టెండరు డాక్యుమెంట్ ఖరీదు అమ్మకం పనులలో పాల్గొనుటకు	టెండర్లకై దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది	టెండరు డాక్యుమెంట్లు అమ్మబడు తేదీలు	టెండరు బేరవలసిన తేది	టెండరు పెట్టుటకు అర్హతగల కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1)	భవనము - సికింద్రాబాద్ ఎడ్యుకేషన్-మెదక్ జిల్లా మెదక్ నందు ప్రభుత్వ బాలుర పాటశాల కొరకు మూడు భవనం నిర్మాణం (3 వ సీలు)	L.S.	రు. 14550	రు. 9700	ఎస్‌ఎస్‌టి ఎస్‌టి కింద 7½% బిల్లు నుండి రాబట్టగోన బడును.	విగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి) డివిజన్ జన్‌వాడక్ సంగారెడ్డి వద్ద	18 నెలలు	రూ. 104	16.8.83	18-8-83 & 19-8-83	24.8.83	II తరగతి & అప్పై (సివిల్)

గమనిక:— 1. టెండరు షెడ్యూళ్ళకై పంపు అప్లికేషన్ పైన 13 వ కాలమ్ చూపిన కాంట్రాక్టరుగా రిజిస్టర్ అయినట్లు తెల్పు నిదర్శన పత్రమును ఏదేని ప్రభుత్వ శాఖల/ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో పనిచేసి పనులు నిర్వహించి వున్నట్లు, అనుభవం కల్గివున్నట్లు తెల్పు నిదర్శన పత్రములను టెండరు డాక్యుమెంట్లు జారీచేయుటకు ముందే దాఖలు పర్చవలెను.

2. టెండరు డాక్యుమెంట్లు ఖరీదును లంపా క్రింద పోస్ట్ ఆఫ్ అకౌంట్ పద్ధతిలో ప్రభుత్వపు ఖజానాయందు గాని, లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారిదాని బ్రాంచీలయందు 7వ కాలంలోపల చూపిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ & బి వారి పేర్న చెల్లించి, పనులు చేయుటకు టెండరు షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తుతోపాటుగా జతపర్చి పంపవలెను. డాక్యుమెంట్లు ఖరీదును ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి చెల్లించబడదు.

హెడ్ ఆఫ్ అకౌంట్:—"882 Cash remittances and adjustments between Officers rendering the same Accountant General, remittances and oth r remittances (b) items adjustable by P. W. accounts towards cost of tender schedules"

3. టెండరు డాక్యుమెంట్లు, ప్లానులు నిబంధనలు స్పెసిఫికేషన్లు మరియు ఇతర వివరాలు ఈ క్రింద సంతకం చేసిన కార్యాలయమునుండి పైన తెల్పిన విధంగా నిర్ణయించిన ధరావత్తుపై పొందవచ్చును. టెండరుదారులకు పనుల డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడవు.

4. ధరావత్తు సొమ్మును 7వ కాలమ్‌నందు చూపిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్ అండ్ బి) వారి పేర్న ఈ క్రింద హెడ్ ఆఫ్ అకౌంట్‌కు చెల్లించి పొందిన చలానా టెండరులో పేటాంతర పరచబడును.

హెడ్ ఆఫ్ అకౌంట్:— 'K. Deposits and Advances (b) Deposits not bearing interest 843. Civil Deposit / Security Deposit amount towards E M D

5. ఏ కారణములు తెలుపకుండగానే ఏదేని లేదా అన్ని టెండర్లను తిరస్కరించు లేదా అంగీకరించుటకు టెండరు అంగీకరించు అధికారము గలదు.

(సం) సూపరింటెండింగు ఇంజనీరు,
(ఆర్ & బి), నిజామాబాద్ సర్కిల్,
నిజామాబాద్.

DIPR No. 1345/Ad.I/C2/83

అయకట్టుప్రాంతాలరైతులకు నీటిసప్లయ్‌కి వారాబంది పద్ధతి: హసీం అలీ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4:

అయకట్టు ప్రాంతాలలోని రైతులందరికీ నీరు అందించడానికి, వ్యవసాయ ఉత్పాదకశక్తి పెంచడానికి "వారాబంది" పద్ధతి అవసరమని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ విద్యాధర్ హసీం అలీ పేర్కొన్నారు.

అయకట్టు ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న తీరు రైతేజన్ విధానంవల్ల రైతులందరికీ సమానంగా నీరు అందడం లేదని, అందువల్ల ఈ పద్ధతి కిస్వష్టి చెప్పారు శ్రీ అలీ అభిప్రాయపడ్డారు.

కాలేజ్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్స్ బోర్డ్ పాలిచేవన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వర్షాభావ సంవత్సరంలో అయకట్టు ప్రాంతాలకు అత్యావశ్యక నీటిపారుదల పద్ధతులు జరిగిన అంతర్జాతీయ సదస్సును శ్రీ హసీం అలీ మంగళవారం ప్రారంభించారు.

ప్రాజెక్టులు కట్టడం వరకే తప్ప, పొలాలకు నీరు అందించే విషయంలో తగిన శ్రద్ధ మనం తీసుకోవడం లేదని అయన అన్నారు. అయకట్టు ప్రాంతాలలో ఎవరి రైతులకు నీరు అందడం లేదని అయన చెబుతూ, రైతులందరికీ నీరు ఒకే విధంగా అందే విధంగా చేసి, దుక్కి విధాన శాఖల మధ్య సమన్వయ కృషి అవసరమన్నారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ జె. ఎస్ తన్వార్ దేశంలోని రైతులు కొత్త పంటలను ఉత్పత్తి చేయాలన్నా, మధ్యకాలిక పంటలు వేయాలన్నా పత్తనాలకు, మార్కెటింగుకు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు.

ఎనంత బాంక్ సంచాలకుడు డాక్టర్ వి. కె మూర్తి ఎనంగాన్ని ఆలోచనా యోగ్యమైన శిక్షణ ఇవ్వవలసిందిగా డైరెక్టర్ జనరల్ డాక్టర్ జె. పురుషోత్తం కోరారు.

హోర్డ్ పాలిచేవనకు చెందిన శ్రీ ఎం ఎస్. వెంకటేశన్ నీటి పారుదల యాజమాన్య పద్ధతులలో శిక్షణ ఇవ్వవలసిన్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ కె ఓబయ్య ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్స్ (ఆంధ్రప్రదేశ్ చాప్టర్) అధ్యక్షులు శ్రీ జి. రమణారెడ్డి గూడా పాల్గొన్నారు.

ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్. ఆర్. ఎ. నారాయణ స్వాగతం చెప్పారు. ఈ సంస్థ గౌరవ కార్యదర్శి శ్రీ టి. జాన్ వి. వసంతరావు వందన సమర్పణ చేశారు.

వేలం ప్రకటన

1. జె. శాంతిలాల్ సునిల్ కుమార్, పాన్‌బ్రోకర్, 18/2/67, గాంధీనగర్ క్రొత్త మునిసిపల్ ఆఫీసువద్దగా LIC. No 46, తిరుపతి వారివద్ద కుదువవుంచిన వాయిదా పోయిన నగలు, ఇతరములు రసీదు నెం. ఎ.806. 17.1.82 మొదలు ఎ.960. తే 30.6.82 వరకు తేదీ: 6.8.83 ఉదయం 10 గంటలకు 188, కోనేటిపంథా, తిరుపతి.

2. జె. ఎస్. కమలాబాయ్, పాన్‌బ్రోకర్. 18/2/67, గాంధీనగర్, క్రొత్త మునిసిపల్ ఆఫీసు ఎదురుగా. LIC. నెం. 49, తిరుపతి వారివద్ద కుదువ వుంచి వాయిదా పోయిన నగలు, ఇతరములు రసీదు నెం. 8119. తే 30. 10. 81 మొదలు 633. 29.6.82 వరకు తేదీ: 8.8.83 ఉదయం 10 గంటలకు 188 కోనేటి పంథా, తిరుపతి.

3. ఎం. సి. గణేశన్, పాన్ బ్రోకర్, LIC. నెం. 10/75—76, వేంకటరమణ కుదువ వుంచి వారివద్ద కుదువవుంచి వాయిదా పోయిన నగలు, ఇతరములు తేదీ 17.8.83 ఉ. 10 గం. లకు.

4. జె. పుక్‌రాజ్ రామ్‌లాల్ జైన్ పాన్ బ్రోకర్, 4/66 పోస్టాఫీసు రోడ్డు, రేణిగుంట LIC. నెం. 88/CGR 78, వారివద్ద కుదువవుంచి వాయిదా పోయిన నగలు, ఇతరములు రసీదు నెం. 48462 ముందలు 50698 వరకు కుదువ వుంచి వాయిదాపోయిన నగలు, ఇతరములు తేదీ: 22.8.83 ఉదయం 10 గంటలకు.

5. ఎస్. ప్రకాశ్‌దేవి, 8/2, బజారు వీధి, PBL నెం. 53 తిరుపతివారి వద్ద కుదువ వుంచి వాయిదాపోయిన నగలు, ఇతరములు తేదీ: 29.8.83, ఉదయం 10 గం. కు.

6. జె. పి. తేనరాజ్ జైన్, పాన్ బ్రోకర్, PBL నెం. 26 CER 8/2 బజారువీధి, తిరుపతి వారి వద్ద కుదువ వుంచి వాయిదాపోయిన నగలు ఇతరములు తేదీ: 26.8.83 ఉదయం 10 గంటలకు.

7. పరాస్‌మల్ నీనన్‌లాల్ జైన్. పాన్ బ్రోకర్. 8/148. బజారువీధి. POL నెం. 18 CGR తిరుపతి వారివద్ద కుదువవుంచి వాయిదాపోయిన నగలు ఇతరములు తేదీ 29.8.83 ఉదయం 10 గంటలకు వాటి పరు పై అడ్రసులలో బహిరంగముగా వేలము వేయబడును.

గమనిక:— ఆంధ్రప్రదేశ్ అడ్వాన్స్ రూల్స్, అనుసరించిమీలో ఎవరికైనా వేలంపాట విని, ఆక్షేపణ వుందిగా వేలము తేదీకి గా వారికు తగు నిదర్శనములతో తెలియ పరిచిన యెడల వేలము నుండి రద్దు చేయబడును.

కె. యం. రామచంద్రయ్య శెట్టి, ప్రభుత్వ అనుమతిపొందిన వేలందారు, 17, బజారు వీధి, తిరుపతి.

టి.ఎస్. జి.ఒ. లాండు రికార్డ్ శాఖ అధ్యక్షుని బర్తరఫ్

హైదరాబాద్, ఆగస్టు 4:

రంగారెడ్డి జిల్లా టి.ఎస్.జి.ఒ. యూనియన్ సర్వేలాండు రికార్డు బ్యూరో అధ్యక్షుడు పదవ సర్వసభ్య సమావేశం జరిపి ఆ యూనియన్ అధ్యక్షులు శ్రీ సాదుల్లా మోహిని యూనియన్ వ్యతిరేక చర్యల కారణంగా ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరించిందని కార్యదర్శి శ్రీ పి. నరసింహయ్య ప్రకటించారు.

వచ్చే ఎన్నికల వరకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ గులాంజిలానీని అధ్యక్ష స్థానంలో ఉండవలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానించారు.

6న అఖిల భారత హిందీకవి సమ్మేళన్

హైదరాబాద్, ఆగస్టు 4

ఈ నెల 6వ తేదీన రవీంద్రభారతిలో రాత్రి 9.30కి హైదరాబాదులో మొట్టమొదటి సారిగా అఖిల భారత హిందీ కవి సమ్మేళనం భాగ్యనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ప్రముఖ కవులతో పాటు స్థానిక కవులు కూడా పాల్గొంటున్నారు. అందులో శ్రీమతి ఇందూ వాలియా ఒకరు.

నగరంలో వికలాంగులకు, అనాథబాల బాలికలకు, వికల దర్శకులకు సహాయార్థం ఈ సమావేశం విందులు ఏంపు బడినాయి.

అక్రమ బియ్యం రవాణా పట్టి వేత

మదనపల్లి, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటక రాష్ట్రం ద్వారా తమిళనాడుకి అక్రమంగా చేర్చుతున్న బియ్యం లారీని వాయల్పాడు తాలూకా పోలీసులు పట్టుకున్నారు. బియ్యం విలువ రూ 7 లక్షలు ఉంటుంది. ఎస్. జి. ఓ. ల సమ్మెవల్ల చెక్ పోస్టులలో పోలీసులతో పాటుస్థానిక కళాశాలలన్ సిసి కాడెట్లను పని చేయిస్తున్నారు తమిళనాడుకు సరుకు చేరగానే ఉప్పుడు బియ్యంగా మార్చి అధిక ధరలకు అమ్ముతున్నారు. ఈ సందర్భంగా పోలీసులు డ్రైవరుకి సరితో సహా 16 మందిని అరెస్టు చేశారు. (కం)

గుంతకల్లులో మండుతున్న ధరలు

గుంతకల్లు, ఆగస్టు 4:

గుంతకల్లు పట్టణంలో ధరలు మండిపోతున్నాయి. మంగళవారం నాటికి కిలో రు. 17.50 వుంది. కొబ్బరి నూనె 10 రూపాయలకు అమ్ముతోంది.

బియ్యం ధరలు కిలో రు. 2-30 నుండి కందిపప్పు కిలో రు. 8. పెసరపప్పు రు 6, అలసందలు రు. 6-50 మినపప్పు రు 7-50, గోధుమలు రు. 3, గోధుమ పిండి రు 2-20, రవ్వ రు 5, బొట్టు మిరపకాయలు రు .0, పచ్చిమిర్చి రు 4, అల్లం రు 5, వక్కపొడి రు -50, బెల్లం రు 5, గిడ్డు 15 రూపాయలు, ఇలా అమ్ముతున్నారు. బట్టలు, నగరెట్లు వీటి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ధరలు పెంచిన వర్తకులపై అధికారులు ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. మరి ధరలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రజలు బాగా అవస్థలూ పడుతున్నారు.

మదనపల్లె మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికైన జి. వెంకటు సుబ్బారెడ్డి

శ్రీలంక హింసాకాండలకు పదంతులే కారణం

మద్రాసు, ఆగస్టు 4:

కొలంబోలో గతివారం పీదిలో ఎవరో "పులి పులి" అని అరిచారట. అది అనోహ, అనోహ నగరం అంతా కనిపించినట్లు ఉమ తమ కార్యాలయాలలో పని చేస్తున్న సింహాళీయులు బయటకి పరుగులు తీశారు.

ఉత్తర జఫ్నాలోని "టైగర్" యువకులు కొలంబోకైక దాడి చేస్తారని పుకార్లు వ్యాపించడంతో అంతా కర్రలు వగైరా ఆయుధాలు తీసుకుని బయటకి పరుగెడారు. దీనితో హింసాకాండ ప్రారంభం అయింది అని రూపవాహిని (టెలివిజన్)లో శ్రీలంక ప్రధాని ప్రేమదాస అన్నారు. ఇటువంటి పదంతులే ఈ హింసాకాండకు దారితీశాయన్నారు.

దీనితో సింహాళీయులు, ముస్లింలు కూడా హింసకు గురైనారన్నారు. ప్రతి పొదలో పులివుంది అన్న భయంతో సైనికులు సైనికులనే కాల్చేశారన్నారు. తమిళయువకులు సైనిక దుస్తులతో తిరుగుతున్నారన్న నమ్మకం కూడా ఇందుకు కారణమని చెప్పారు. దీనితో పులి తగిలించలేదుగాని, అనేకమంది మరణించారు.

పులివాడు, మరి ఏమిటి అది. ఎలుగుబంటియా? ఇది మరో పుకారు. ఒక మృగం దేహాన్నీ ఎవరో చూపాడట అది చాలా తెల్లగా ఉండట అంతే ఇహనేం ఈ అల్లర్లు వెనుక ఏదో విదేశీహస్తం ఉందని, రక్షణ ఇవ్వండి అని పిస్తున్నారని వడంతులు అధికార వర్గాల దాకా ప్రాకాయి. శ్రీలంక పత్రికలు "అసిల్ (శ్రీలంక) పడటం కోసం ఎలుగుబంటి ఎదురుచూస్తున్నట్లు" కార్టూన్‌లు కూడా ప్రచురించాయి.

మహంకాళి జాతర: బారులుతీరారాంగల్లు మూసివేత

హైదరాబాద్, ఆగస్టు 4:

ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే మహంకాళి జాతర మూలంగా బ్యాంకర్, పత్తిబావి, మీర్‌చౌక్ మలక్‌పేట ప్రాంతాలలోని కల్లు, సారా అంగళ్లు, హోటళ్లకు, రెస్టారెంటులకు చేర్చిన "బారు"లు 6వ తేదీ అర్ధరాత్రి నుండి 8వ తేదీ అర్ధరాత్రి వరకు మూసి వేసి ఉంటాయని నగర పోలీసు కమిషనర్ తెలియజేశారు.

సాయుధుల దాడి ఎనిమిదిమంది మృతి

కిషన్‌గంజ్ (బీహార్) ఆగస్టు 4:

బార్డర్ సపోర్ట్ సరిహద్దున ఉమాల్ బాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఒక సాయుధ గుంపు జరిపిన దాడి ఫలితంగా ఎనిమిదిమంది ఆదివాసులు మరణించారని. ఇలాకా అధికారి నుండి గాయపడ్డారని అధికార వర్గాలు తెల్పాయి.

ఈ సంఘటనకు భూమికి సంబంధించిన తగాదా కారణమని తెలుస్తున్నది



ఎస్. జి. ఓ.ల సమ్మె సందర్భంగా. మదనపల్లె ప్రభుత్వ పట్టు గూళ్ల మార్కెట్‌లో చిత్తూరు జిల్లా పట్టు పరిశ్రమ కార్మికులు పని చేస్తున్నప్పటి దృశ్యం.

ఐ. కాం. లో మళ్లీ సోషలిస్ట్ వర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

కొన్నేండ్లు గడిచాక ఇప్పుడు మళ్లీ ఇం. కాం. పార్టీలో బాగా సమ స్వతంత్రంగల వర్గం ఏర్పాటుకు ప్రయత్నం జరుగుతున్నదని 1974లో రద్దయిన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు మాజీ ఎం.పి. శ్రీ సత్యపాల్ కపూర్ ఒక ప్రకటనలో అభిప్రాయం వెలిబుచ్చారు. అందరికీ సమపిణ్ణి చేకూర్చడం, గుణాత్మక సంస్కరణలను అమలు పరచడానికి బాగుపడటంలో మధ్యే మార్గం అనుసరించాలని అందుకు ఈ పార్టీ ఏర్పడిందని పేర్కొన్నారు.

ఇటీవల ఉత్తరాది రాష్ట్రాలలో జరిగిన పార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరం ఇదివరకే ప్రారంభమయింది. ఇది తొలి ప్రాంతీయ శిక్షణ శిబిరం. భారతీయ పెట్టుబడిదారుల అభివృద్ధిని తొలగించడం కాంగ్రెసు లక్ష్యమని అందులో అయన పేర్కొన్నారు.

ప్రజాస్వామిక సోషలిజం పార్టీ లక్ష్యమని ప్రయివేటు రంగానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సమీకరణ జరగాలని శ్రీ కపూర్ కోరారు. శ్రీమతి గాంధి నాయకత్వాన్ని బలపరచాలని సూచించారు. దేశంలో వ్యాపార సంస్థలు రు. 148 కోట్ల పెట్టుబడితో రు. 27600 కోట్ల విలువచేసే ప్రాడక్టులను అమ్ముతున్నవని ఆరోపించారు. వ్యాపారులు బ్యూరోక్రాట్లు, రాజకీయ నేతలు కలసి అవినీతికూటమిగా ఏర్పడినట్లు వర్ణించారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలలో కూడా ఈ లోపం కనవస్తున్నదని వివరించారు.

క్వార్టర్లీ బస్‌పాసులు: అన్ని కౌంటర్లలో పొడిగించుకోవచ్చు

హైదరాబాద్, ఆగస్టు 4

జంట నగరాల్లో అన్ని ఆర్. టి. సి. బస్‌పాసు కౌంటర్లలో మూడు నెలల (క్వార్టర్లీ) బస్ పాసులను పొడిగించడం (రెన్యూ) చేయాలని కౌంటర్లు అధికారులకు, మూవర్లైజర్లకు విశదంగా అదేశాలు జారీ చేయబడ్డాయి. సికింద్రాబాద్ స్టేషన్ కంట్రోలింగ్ పాయింటు వద్ద రెన్యూ చేయడం లేదని వత్తిడిలో పేర్కొన్నారు. ఈ దర్శ తీసుకోవలసి వచ్చింది. నెల్లాళ్లకు లక్షలు మూడు నెలలకొక సారి పాసులను మార్చుకోవలసిన బాధ ఈనెలలో మాత్రమే వచ్చింది. ఫ్యాక్టరులు చేతిదగ్గరకొన్నవారు నగర రాకపోకలు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరుకు 61318 కాని, సిటీ రీజనల్ మేనేజరు 61324 కి గాని ఫోను చేయవచ్చు.

హైదరాబాదులో కేంద్ర ప్రభుత్వ ప్రచురణల సేల్స్‌డిపో

హైదరాబాదు, ఆగస్టు 4:

వర్క్ గార్డెన్స్‌లోని రాష్ట్ర ప్రభుత్వ ఆర్కియాలజీ మ్యూజియంలో కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రిత్వ ప్రచురణశాఖ పుస్తక విక్రయ విభాగాన్ని తెరిచింది (పబ్లికేషన్ డివిజన్ సేల్స్‌డిపో) ఈ ప్రచురణలే కాకుండా 22 ప్రభుత్వ ఇతరేతర సంస్థల ప్రచురణలతో పాటు వెనకల్ బుక్ ట్రస్ట్, సాహిత్య అకాడమీ, విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఐ. సి. ఏ. ఆర్, సి. ఎస్. ఐ. ఆర్. ప్రచురణలు కూడా ఇక్కడ విక్రయిస్తారు.

పారసరథరా నిషా పోలీసు అధికారి అస్తి సోదా

హైదరాబాదు, ఆగస్టు 4:

విజయవాడ పౌర సరఫరాల విభాగం అదనపు పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. నిహెచ్. వెంకట రెడ్డి అక్రమ నివాస గృహం, అమ్మల మదుగు తాలూకా చినకొమెర్ల గ్రామంలోనూ ప్రొద్దుటూరు నూజెళ్లపేట పట్టణాలలోను హైదరాబాదు నగరంలోను ఆయన స్నేహితులు, బంధువులు ఉండే ఇండ్లను అవినీతి శాఖవారు సోదాచేసి శ్రీ వెంకట రెడ్డి ఆస్తికి మించి అర్జించిన ఇండ్లు భూములూ, ప్లాట్లు, నగదు, నగలు, బాంకు అకౌంట్లు పట్టివేశారు. కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెహ్రూపై కార్టూన్ల పుస్తకం ప్రధానికి బహూకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

పండిత జవహర్ లాల్ నెహ్రూపై ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు శ్రీ శంకర్ పిళ్ళై వేసిన కార్టూన్ల పుస్తకం ఎతి ప్రధాని శ్రీమతి గాంధికి బహూకరించబడింది.

శ్రీ పిళ్ళై మండి కాపిని అందుకుంటూ శ్రీమతి గాంధి కార్టూన్లకు ప్రజాజీవితంలో, రాజకీయ జీవితంలో ప్రత్యేక భూమిక ఉన్నదన్నారు

ఈ పుస్తకంలో శ్రీ పిళ్ళై శ్రీ నెహ్రూపై వేసిన 1500 కార్టూన్లలో 400 కార్టూన్లు ఉన్నాయి.

శ్రీ విద్యారణ్య ఓరియంటల్ ఉన్నత పాఠశాల స్టాండింగ్ కమిటీ

అనంతపురం, ఆగస్టు 4:

అనంతపురం శ్రీ విద్యారణ్య ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో శ్రీ కల్లూరు రాధాకృష్ణయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగినది. పాఠశాల కరెస్పాండెంటు శ్రీ యస్. రామచంద్రరావుగారు నివేదికను చదివారు. తరువాత మాతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు కోవూరు రామయ్య శెట్టి అధ్యక్షులు, యస్. రామారావు ఉపాధ్యక్షులు, జి. అనయ్య కార్యదర్శి, పై. సత్యనారాయణ కోశాధికారి. యస్. రామచంద్రరావు కరెస్పాండెంటు, వేదా రామయ్య శెట్టి, వేదా సుబ్బయ్యశెట్టి, గొంగడి రుద్రయ్య, టి. ఓబుల్‌రెడ్డి కె. లక్ష్మన్న, డి. సూర్య ప్రకాశరెడ్డి స్టాండింగ్ కమిటీ మెంబర్లు

ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణ చేశారు. (వి)

పొదుపులో గోదావరి బిని కార్మికుల ముందంజ

హైదరాబాద్, ఆగస్టు 4:

సింగరేణి కాలరీస్, గోదావరిఖని ప్రాంతంలో పనిచేస్తున్న 21 వేల మంది ఉద్యోగులు నెలకు రు 10 లక్షల వంతున పొదుపు చేస్తున్నారు. ఇంత పెద్దమొత్తం కట్టే సంస్థ మన రాష్ట్రంలో మరొకటి లేదు.

జాతీయ పొదుపు సంస్థ, హైదరాబాద్ ప్రాంతాన్నికి చెందిన అధికారులు నిజామాబాదు, వరంగల్ జిల్లా అసిస్టెంట్ రీజియనల్ డైరెక్టర్లు శ్రీ జి. రంగాదాస్ శ్రీ ఎ. సత్యనారాయణ, హైదరాబాద్ కర్నూలు, కరీంనగర్, ఖమ్మం జిల్లాలు సేవింగ్స్ ఆఫీసర్లు గోదావరి ఖనిలో ప్రత్యేక పొదుపు ఉద్యమాన్ని ప్రారంభించారు. వీరికి గోదావరిఖని ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ గనుల మేనేజర్లు సంక్షేమ అధికారుల గ్రూప్ అధికారులు, తదితర పలు అధికారులు ఎంతో సహకరించారు. ఈ ఉద్యమం జాతీయ పొదుపు సంస్థ హైదరాబాద్ ప్రాంతం డైరెక్టర్ శ్రీ టి. ఎస్. మూర్తి పర్యవేక్షణలో జులై 15 నుంచి 22 వరకు సాగింది.

గని కార్మికులు ఉత్సాహంతో ముందుకు వచ్చి సుమారు 16500 కొత్త రికరింగ్ డిపాజిట్ అకౌంట్లను ప్రారంభించారు. ఈ మొత్తాలను జీతాల నుంచి జమకట్టే పథకం క్రింద కిశతాడు. దీని క్రింద నెలకు సుమారు రు 650 వేలు మొత్తం పొదుపు అవుతుంది ఇక్కడ మొత్తం 30 వేల అకౌంట్లు ఉన్నాయి. వీటి మొత్తం నెలకు సుమారు 10 లక్షలు. రాష్ట్రంలో జీతాల పొదుపు పథకం క్రింద యింతమొత్తం కట్టే సంస్థ మరేదీలేదు.

కొత్తగా అకౌంట్లు ప్రారంభించే సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఆర్. డి. శర్మ, జనరల్ మేనేజర్ శ్రీ ఎం. వి. రామమూర్తి డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్రీ థామస్ మాట్లాడారు.



గోదావరిఖని గని కార్మికులు రికరింగ్ డిపాజిట్ అకౌంట్లకు ఇచ్చిన దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శ్రీ ఆర్. డి. శర్మకు జాతీయ పొదుపు సంస్థ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ శ్రీ టి.వి. మూర్తి అందజేస్తున్న దృశ్యం. జనరల్ మేనేజ్ శ్రీ ఎం వి. రామమూర్తి మధ్యలో ఉన్నారు.

నేడే బ్రహ్మాండమయిన విడుదల!

నేటి అభిమాన తారలు జితేంద్ర & శ్రీదేవి నటించిన గొప్ప వినోదభరిత చిత్రం

"జానీ దోస్త్"

రా. ధర్మేంద్ర, జితేంద్ర, శ్రీదేవి, పర్వీన్ బాబి, కాదర్‌ఖాన్, అస్రాని, శక్తి కపూర్ & అంజాద్‌ఖాన్.

అదనంగా నాకు రోజు 4 ఆటలు

పర్వీన్ 70 ఎంఎం స్క్రీన్ మంజు 11—30 2—45 6—00 9—15

సుధా డీలక్స్ అమరావతి రాజా డీలక్స్ 11—00 2—15 5—30 6—45

షమా అంబా కమల్ 11-30 2-45 6-00 9-15

అడ్వాన్స్ బుకింగు ముమ్మరంగా సాగుతున్నది. పర్వీన్, రాజా డీలక్స్, అమరావతి, అంబాలలో ఉ. 11 గం. నుండి సా. 1 గం. వరకు మరి సా. 4 గం. నుండి 6 గం. వరకు. మంజు: ఉ. 11 నుండి 1 గం. వరకు. —నందనా రిలీజ్.

డిస్ట్రిబ్యూటర్లు :— * తూ. గో & ప. గో. జిల్లాల హక్కుదార్లు : విజయ ఎంటర్‌ప్రైజెస్, రాజమండ్రి (తూ. జయప్రద థియేటర్స్, రాజమండ్రి, ఉషా పిక్చర్స్, ఏలూరు) * కృష్ణా జిల్లా & నైజాం హక్కుదార్లు: G.C. శకుంతల & K.G. ప్రసాద్ హైదరాబాద్ (తూ. గోదావరి థియేటర్స్, సికింద్రాబాద్) * రీజియన్ హక్కుదార్లు Mr. M. జాన్సు, హైదరాబాద్, వివరములకు : నవ్యకళ చిత్ర, విజయవాడ—3 ఫోన్: 74261.

zolone
Controls
PESTS on Cotton effectively

జోలోన్®
ప్రతి పంట పురుగులను
శక్తివంతంగా అరికట్టును

zolone
Controls
PESTS on Cotton effectively

జోలోన్®
ప్రతి పంట పురుగులను
శక్తివంతంగా అరికట్టును

zolone
Controls PESTS on Cotton effectively
May & Baker (India) Ltd,
Maybaker House, Worli, BOMBAY 400 025
May & Baker is a part of Rhone-Poulenc Group
® Registered Trade mark of
M&B May&Baker

జోలోన్®
ప్రతి పంట పురుగులను
శక్తివంతంగా అరికట్టును
మే & బేకర్ (ఇండియా) లిమిటెడ్,
మేబేకర్ హౌస్, వర్లి, బొంబాయి 400 025
మే & బేకర్, రోన్-పౌలెంక్ గ్రూప్ వారి బాగము
®రోన్ పౌలెంక్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

DART/MB/812

ప్రతి పండించు రైతులకు గమనిక!

పెట్టు బడిగల పరిశ్రమ మంచి లాభపాటి ఆదాయాలకు సీమా ప్రత్తి విత్తనాలే కొండి. సీమా—రెడ్ స్పెల్ విత్తనం యొక్క పంట, ఇది గత కొన్ని సంవత్సరాలుగా అత్యధిక దిగుబడి నిచ్చినవి, వృక్షపైన MCU—5 మరియు LRA—5166 మరియు MCU—9 ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్తి పండించు రైతాంగ అవసరాలను తీరుస్తున్నది. మా విత్తనాలు ఈ క్రింది బ్రాంచీలలో దొరుకుతాయి.

1. SIMA Cotton Development & Research Association,
Near : V. P. S. A. Velayutha Nadar & Co.,
21-8-75, Dudipeer Panja Street,
Guntur.
2. SIMA Cotton Development & Research Association,
Near Andhra Bank,
23-6-122, Patnam Bazaar,
Guntur.
3. SIMA Cotton Development & Research Association,
Brindhavan Lodge,
16-145, Chirala Road,
Chilakaluripet.

SDMA/OSR

Printed and Published for Nageswara Rao Gramo Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna, Phones: 36992, 35867



టి. వి. విలాస వస్తువు కాదు; జాతీయ సమైక్యతా సాధనం

అలహాబాద్, ఆగస్టు 4:

ప్రస్తుత సాంకేతిక శకంలో టెలివిజన్‌ను ఒక విలాసంగా పరిణమించటానికి వీలులేదని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు. అలహాబాద్ టి. వి. రిలే కేంద్రానికి శంకుస్థాపన చేస్తూ ప్రధాని టెలివిజన్ విస్తరణ కార్యక్రమాన్ని గట్టిగా సమర్థించారు.

టెలివిజన్‌ను ఒక జాతీయ సమైక్యతా సాధనంగా అభివర్ణిస్తూ శ్రీమతి గాంధీ దారిద్ర్యం, అజ్ఞానాన్ని రూపుమాపి గ్రామీణ ప్రజానీకంలో అభివృద్ధిని పెంపొందించటానికి యిది ఒక బలమైన సాధనం అన్నారు. ప్రసంగంలో సంభవిస్తున్న పరిణామాలతో పాటుగా మనం ఆధునికతకు సిద్ధపడం అవసరమన్నారు.

టెలివిజన్‌ను మనదేశంలో మొదటిసారి ప్రవేశపెట్టింది శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మంత్రి వర్గంలో తాము సమాచార శాఖ మంత్రిగా వుండిగానే నని గుర్తు చేస్తూ అప్పట్లో తాము అనేక ఇబ్బందులను ఎదుర్కొవలసి వచ్చిందని శ్రీమతి గాంధీ అన్నారు.

రంగుల టెలివిజన్ ప్రవేశం ప్రవేశపెట్టి ఇప్పుడున్న నలుపు తెలుపు టి.వి.తో పాటు రంగుల టెలివిజన్‌ను కూడా ప్రవేశపెట్టాలన్నదే ప్రభుత్వవిధానమని ఆమె అన్నారు.

ఇప్పుడు దేశంలో సి 25శాతం ప్రజలు మాత్రమే టెలివిజన్ ప్రసారాలు జరిపే ప్రాంతాలలో వున్నారని, వచ్చే ఏడు సవంబరి నాటికి 70శాతం ప్రజలకు ఈ సౌకర్యాలు లభించగలవని, త్వరలోనే దేశం యావత్తు టి.వి. పరిధిలోకి రాగలదని ఆమె అన్నారు.

నంద్యాలలో భారీ వర్షం : హరిజనవాడలో 100మందినిరాశ్రయం

నంద్యాల, ఆగస్టు 4:

ఇటీవల ఇక్కడి కురిసిన భారీవర్షాల వల్ల నంద్యాలలోని హరిజనవాడ ప్రజలు దాదాపు వందమందినిరాశ్రయులయ్యారు. ఈ హరిజనవాడ ప్రక్కనే బి ప్రవహించే కుందూనదిలోకి ఇళ్లలోకి ప్రవేశించడంతో 20-30 అడుగుల నీటిలో మునిగిపోయాయి. ఒక కొళ్ళపారంలో కూడా కుందూనది నీరు ప్రవేశించడంతో అక్కడ కొళ్ళలో మూడువందలు చనిపోయాయి.

వర్షాలవల్ల రోజువారీ పనులు లేక పోవడంతో అంతరాయం వాటిల్లింది. కొన్ని పాఠశాలలకు శెలవు ప్రకటించారు. ప్రజాజీవనానికి రెండు రోజులు పూర్తిగా అంతరాయం కలిగింది. (కం)

చిత్తూరులో జయవర్ధనే గడ్డిబొమ్మ దగ్ధం

చిత్తూరు, ఆగస్టు 4:

శ్రీలంకలో తమిళులపై హింసాకాండకు నిరసనగా శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే గడ్డిబొమ్మను చిత్తూరు తమిళులు తగులబెట్టారు.

రెండువేల మంది తమిళులు మంగళవారం నల్ల బ్యాడ్జీలతో జయవర్ధనే గడ్డి బొమ్మను గాంధీ విగ్రహం వద్దకు పూర్తి రహస్యంగా తీసుకు వెళ్ళారు. జయవర్ధనేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తరువాత ఆ బొమ్మను తగులబెట్టారు.

నంద్యాలలో వెండి బంగారు దుకాణాల హర్తాళ్

నంద్యాల, ఆగస్టు 4

వెండి బంగారాలపై రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్నును పెంచినందుకు నిరసనగా జులై 27న ఇక్కడి వెండిబంగారు దుకాణాలు మూసివేశారు.

ఈ పన్నును పెంచటమే అవివేకమని వ్యాపారులు పేర్కొన్నారు. స్థానిక బంగారు వెండి నగల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ దవనాస వెంకటసుబ్బయ్య కోరారు.

10 గ్రాముల బంగారు నగలపై గతంలో పన్ను 28 రూపాయలు వుండగా ఇప్పుడది 88 రూపాయలకి పెరిగిందని, దీనివల్ల వ్యాపారం దెబ్బ తినడమే గాక, స్వర్ణకారుల జీవనం గడవడం కూడా కష్టం కాగలదని అయ నన్నారు.